VASANTH KUMAR
Director
QUALITY SERVICE SINCE 1997
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K. U.S.A., New Zealand)
: 1-10-3, Ashok Nagar, Hyderabad-20, INDIA
: 91(40) 27628104, 27674007
: victoria.ashoknagar@gmail.com
: //www.victoriaoverseas.com
EDUCATION IN AUSTRALIA AAERI MEMBER
QEAC No. E334

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 324, పేజీలు - 08

ఆదివారం, మార్చి 10, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

MAHESH KUMAR KOVURY
CELL 9885624338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MENS'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,,
CHATRINAKA

## తెలంగాణ కాంగ్రెస్‌లో సీనియర్ల ప్రాధాన్యం

# తగ్గుతోందా.?

### - రేవంత్ పట్టు పెంచుకుంటున్నారా.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో ఇప్పుడు భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. మూడు నెలల్లోనే స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనతో పాటు సమానంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ప్రాధాన్యం ఇచ్చే వారు. ఎక్కడకు వెళ్లినా ఇద్దరూ కలిసే వెళ్లే వారు. ప్రభుత్వం తరఫున ఇచ్చే ప్రకటనల్లో రేవంత్ రెడ్డితో పాటు భట్టి విక్రమార్కకు ప్రాధాన్యం లభించేది. ప్రజాభవన్‌గా మార్చిన ప్రగతి భవన్ లో గతం లో కేసీఆర్ ఉన్న భవనాన్ని భట్టి విక్రమార్కకు కేటాయించారు. కానీ రేవంత్ మాత్రం సొంత ఇంట్లోనే ఉంటున్నారు. అయితే సీనియర్లకు ముఖ్యంగా భట్టి విక్రమార్కకు ప్రాధాన్యత తగ్గిపోతున్న సూచనలు కనిపిస్తున్నాయి. పేపర్ ప్రకటనల్లో కూడా భట్టి విక్రమార్క కనిపించడం లేదు.

**- భట్టి విక్రమార్కకు మెల్లగా ప్రాధాన్యత తగ్గిపోతోందా.?**

ముఖ్యమంత్రిని నేనే కానీ భట్టి అన్న దగ్గరే చెక్ పవర్ ఉంటుందని ఆదిలాబాద్ కు వెళ్లినప్పుడు బహిరంగసభా వేదిక మీద రేవంత్ రెడ్డి చెప్పారు. అంటే ఆయన తన కంటే పవర్ ఫుల్ అన్నట్లుగా గౌరవం ఇచ్చారు. ముఖ్యమంత్రి పదవి కోసం గట్టిగా ప్రయత్నించిన భట్టి విక్రమార్కకు ఆ స్థాయి గౌరవం మొదటి నుంచి లభించింది. పత్రికల్లో కూడా రేవంత్ తో పాటు భట్టి విక్రమార్క ఫోటో కనిపించేది. ప్రతీ కార్యక్రమంలోనూ భట్టి విక్రమార్క కనిపించేవారు. అయితే ఈ ప్రాధాన్యత రెండున్నర నెలలే. ఇప్పుడు భట్టి విక్రమార్క రేవంత్ రెడ్డి పక్కన పెద్దగా కనిపించడం లేదు. అంతకు మించి ప్రభుత్వ పరమైన ప్రకటనల్లోనూ ఆయన ఫోటో కనిపించడం మానేసింది. దీంతో కాంగ్రెస్‌లోనే రకరకాల చర్చలు జరుగుతున్నాయి.

**కాంగ్రెస్‌లో చేరిన పదేళ్లలోనే సీఎం అయిన రేవంత్ రెడ్డి**

రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరి పది సంవత్సరాలు మాత్రమే అయింది. కానీ భట్టి విక్రమార్క సహా ఇతర నేతలు ఆ పార్టీలోనే పుట్టి పెరిగారు.. వారికి మరో పార్టీ తెలియదు.కానీ రేవంత్ కే సీఎం చాన్స్ లభించింది. ఆయన మాస్ లీడర్ అన్న అభిప్రాయం పార్టీ గెలుపులో కీలక పాత్ర పోషించడంతో పాటు హైకమాండ్ యువ నేతలకు గట్టి నమ్మకస్తుడిగా మారడంతో ఈ అవకాశం వచ్చింది. పార్టీని అంటి పెట్టుకుని ఉన్న వారికి అవకాశం కల్పించాలని సీనియర్లు కూడా పోటీ పడ్డారు. కారణం 6లో

## చైనాకు చెక్

### - భారీ టన్నెల్ ప్రారంభించిన మోదీ



**ఇటానగర్ (ప్రశ్న న్యూస్)** లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రస్తుతం దేశవ్యాప్తంగా విస్తృత పర్యటనలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే భారీగా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఈశాన్య రాష్ట్రాల్లో మొత్తం రూ.55,600 వేల కోట్ల పనులకు శ్రీకారం చుట్టారు. ఇక అరుణాచల్ ప్రదేశ్ రాజధాని ఈటానగర్ నుంచి సేలా టన్నెల్‌ను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధిని గత కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని తాను అధికారంలోకి వచ్చిన తర్వాత ఈశాన్య రాష్ట్రాల్లో మోదీ గ్యారంటీ ఫలితాలు కనిపిస్తున్నాయని తెలిపారు. ఈ క్రమంలోనే నార్త్ ఈస్ట్‌లో బీజేపీ ఘన విజయం సాధిస్తుందని నమ్మకం ఉందని తెలిపారు. తాను ఎన్నికల కోసం పనిచేయనని ప్రజల కోసమే పనిచేస్తానని తేల్చి చెప్పారు. భారత్-చైనా సరిహద్దుల్లోని తూర్పు సెక్టార్‌లో నిర్మించిన సేలా టన్నెల్‌ను శనివారం ప్రధాని మోదీ జాతికి అంకితం చేశారు. ఈటానగర్‌లో నిర్వహించిన 'వికసిత్ భారత్- వికసిత్ నార్త్ ఈస్ట్' కార్యక్రమంలో పాల్గొన్న 6లో

## బాంబు పేల్చినా బెహెన్ జీ

**- కేసీఆర్‌కు మాయావతి షాక్**

**- పొత్తుపై సంచలన ప్రకటన**

**- సాగేనా మరి ఆర్ఎస్పీ ఏనుగు సవారీ.?**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రధాన పార్టీలన్నీ క్షేత్రస్థాయిలో కసరత్తు మొదలుపెట్టాయి. ఓవైపు ఎంపీ అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తూనే మరోవైపు పొత్తులు కూడా పెట్టుకుంటూ ప్రత్యర్థులకు చెక్ పెట్టే వ్యూహాలు పన్నుతున్నాయి. ఈ క్రమంలోనే అధికార కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనేందుకు బీఆర్ఎస్ పార్టీ బీఎస్పీతో పొత్తుకు సిద్ధమైంది. ఇటీవలే బీఎస్పీ తెలంగాణ అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో భేటీ అయిన గులాబీ బాస్ కేసీఆర్ లోక్ సభ ఎన్నికల్లో కలిసే ముందుకెళ్తామని కీలక ప్రకటన కూడా చేశారు. రేపో మాపో 6లో

## 14 నుంచి 'గ్లోబల్ స్పిరిచ్యువాలిటీ మహోత్సవ్' 6లో

### - కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



## సైకిలెక్కిన కమలం

**- ఏపీలో పొత్తులపై బీజేపీ అధికారిక ప్రకటన**

**- టీడీపీని ఎన్డీఏలోకి స్వాగతించిన జేపీ నడ్డా**

**- మార్చి 17న ఏపీకి ప్రధాని నరేంద్ర మోదీ**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఏపీలో టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య పొత్తు పొడిచింది. వచ్చే ఎన్నికల్లో మూడు పార్టీలు కలిసి పోటీ చేయనున్నాయి. గత నెలరోజుల నుంచి జరుగుతున్న సంప్రదింపుల తర్వాత ఎన్డీఏ కూటమిలోకి టీడీపీ తిరిగి చేరింది. ఈ విషయాన్ని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తొలుత తెలియజేశారు. ఆ తర్వాత బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా చంద్రబాబు, 6లో

## నేనూ సిద్ధం అంటున్న సీఎం జగన్

**- ఎన్నికల ప్రచారానికి సిద్ధమైన జగన్ - మార్చి 16 నుంచి ఎన్నికల ప్రచారం**

**- ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ప్రచారం మొదలు**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో రాజకీయాలు వేడెక్కాయి. టీడీపీ, బీజేపీ పొత్తుతో ఏపీ రాజకీయాలు మరింత ఆసక్తికరంగా మారాయి. మరోవైపు వైనాట్ 175 అంటున్న వైసీపీ అధినేత జగన్ సైతం ఎన్నికల ప్రచారానికి సిద్ధమయ్యారు. ఎంతమంది వచ్చినా, ఎన్ని కూటములు వచ్చినా సింగిల్‌గానే వస్తామంటున్న వైఎస్ జగన్ ఈసారి 175 టార్గెట్ తప్పకూడదనే లక్ష్యంతో అడుగులు వేస్తున్నారు. అందుకే నిర్మొహమాటంగా నిర్ణయాలు తీసుకుంటూ ముందుకెళ్తున్నారు. ఈ క్రమంలోనే ప్రచారపర్వానికి జగన్ సిద్ధమయ్యారు. వచ్చే 20 రోజుల్లో వైఎస్ జగన్ రాష్ట్రమంతటినీ చుట్టేసేలా కార్యాచరణ రూపొందించే పనిలో వైసీపీ అధిష్టానం పడింది. ఉత్తరాంధ్ర జిల్లాల ఎమ్మెల్యేలతో జగన్ శనివారం భేటీ అయ్యారు. ఈ సమావేశంలోనే ప్రచార సన్నద్ధతపై పార్టీ ఎమ్మెల్యేలతో చర్చించారు. ఈ క్రమంలోనే మార్చి 16 నుంచి జగన్ ఎన్నికల ప్రచారం 6లో

## ప్రజాస్వామ్యంతో పెట్టుకుంటే అంతే

### - ఓడలు బండ్లు అయితయ్ 6లో



## అభివృద్ధి అడ్డుకుంటే నగర బహిష్కరణ

**- బైరామల్ గూడ ఫ్లై ఓవర్ ప్రారంభించిన సీఎం రేవంత్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గ్రేటర్ హైదరాబాద్ మహా నగరంలో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేలా మరో కీలక ముందడుగు పడింది. ఎల్బీనగర్ పరిధిలోని బైరామల్ గూడ రెండో లెవల్ ఫ్లై ఓవర్ తో పాటు లూప్ ఫ్లై ఓవర్ ను సీఎం రేవంత్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, ఎల్బీ నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఎస్ఆర్ డీపీ (స్ట్రాటజిక్ రోడ్ డెవలప్ మెంట్ ప్రోగ్రాం)లో భాగంగా ఈ వంతెనల పనులు పూర్తి చేశారు. దాదాపు రూ.148.05 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ పై వంతెన వల్ల శంషాబాద్, ఓవైసీ ఆస్పత్రి నుంచి బీఎన్ రెడ్డి నగర్, నాగార్జున సాగర్ వైపు వెళ్లే వాహనాలకు, చింతలకుంట చెక్ పోస్ట్ అండర్ పాస్ 6లో

## మా ప్రభుత్వాన్ని

# పడగొడతారా.?

### - ఫాంహౌస్ ఇటుకలు కూడా మిగలవు



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** గత కొన్ని రోజుల నుంచి కొందరు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొడతామని కూతలు కూస్తున్నారని, కానీ ఎవరైనా తమ ప్రభుత్వాన్ని పడగొట్టాలని చూస్తే, ఫామ్ హౌస్ గోడలే కాదు, ఇటుకలు కూడా మిగలవు అంటూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. మేడ్చల్ లో శనివారం రాత్రి నిర్వహించిన ప్రజా దీవెన సభలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సఖ్యత లేకపోవడంతో గత పదేళ్లలో ఈ ప్రాంత అభివృద్ధి ఆగిపోయిందన్నారు. ఇప్పుడు ప్రజా ప్రభుత్వం 6లో

## 12న తెలంగాణ కేబినెట్ భేటీ

### - మేనిఫెస్టోలోని కీలక పథకాలకు గ్రీన్ సిగ్నల్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మార్చి 12న తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది. సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ కేబినెట్ భేటీకి మంత్రులు, ఉన్నతాధికారులు హాజరు కానున్నారు. ఈ కేబినెట్ భేటీలో పలు కీలకమైన అంశాలపై చర్చించనున్నారు. మరోవైపు ఎన్నికల్లో ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సీఎం రేవంత్ శ్రీకారం చుట్టనున్నారు. తొలుత ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్లను మంజూరు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలందరికీ వర్తింపజేసేలా విధివిధానాలను ఖరారు చేయాలని అధికారులను సీఎం ఇప్పటికే ఆదేశించారు. సొంత జాగా ఉన్నవారికి అదే స్థలంలో ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు మంజూరు చేస్తామని ఎన్నికల టైమ్ లోనే కాంగ్రెస్ హామీ ఇచ్చింది.

**ఎన్నికల కోడ్ వచ్చే ముందే ప్రారంభించాల్సిన పథకాలపై చర్చ**

ఇందిరమ్మ ఇండ్ల స్కీమ్‌ను లాంఛనంగా భద్రాచలంలో ప్రారంభించనున్న నేపథ్యంలో హడ్కో నుంచి రూ. 3,000 మేర రుణాలు సమకూర్చుకోడానికి హౌజింగ్ బోర్డుకు ప్రభుత్వం ఇప్పటికే అనుమతి ఇచ్చింది. ఈ విషయాన్ని మంత్రివర్గ సమావేశంలో చర్చించి ఆమోదం తెలపనున్నది. దీనికి తోడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీల్లోని మహాలక్ష్మిలోని నెలకు 6లో

# మతోన్మాదులను ఓడించి విప్లవశక్తులను ఐక్యం చేయడమే మాస్ లైన్ లక్ష్యం

**సుభాష్ చంద్రబోస్ కు అర్పించే నిజమైన నివాళి**

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాగూర్ పిలుపు**



**పాలేరు( ప్రశ్న న్యూస్)** ప్రజా పంథామార్గంలో ప్రజా ఉద్యమాలను నడిపించి దోపిడీ పాలకవర్గాలకు, మతోన్మాద ఫాసిస్టు, కార్పొరేట్ పెట్టుబడిదారీ వర్గాల కు వ్యతిరేకంగా పోరాడి ఓడించడమే మాస్ లైన్ లక్ష్యం అని కేంద్ర కార్యదర్శి ప్రదీప్ సింగ్ అన్నారు. శనివారం పిండిప్రోలు గ్రామంలో పార్టీ జాతీయ నాయకులు రాయల సుభాష్ చంద్రబోస్ ఎనిమిదవ వర్ధంతి, పార్టీ సీనియర్ నాయకులు రాయల నాగేశ్వరరావు ప్రథమ వర్ధంతిని జిల్లా నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరావు అధ్యక్షతన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ప్రజలు అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. సభ ప్రారంభానికి ముందుగా హాజరైన వందలాదిమంది ప్రజలు ప్రదర్శనగా వెళ్లే రాయల సుభాష్ చంద్రబోస్ స్తూపం వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి జండావిష్కరణ చేశారు. అనంతరం వర్ధంతి సభలో ఆయన మాట్లాడుతూ, రాయల సుభాష్ చంద్రబోస్ సుమారు 50 సంవత్సరాలు పాటు రహస్య జీవితంలో ఉండి, ప్రజలను చైతన్యవంతం చేస్తూ, దేశంలో పెరిగిపోతున్న దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా విప్లవ పార్టీలన్నీ కలిసి పోరాడాలని కోరుకున్నారని ఆయన అన్నారు. సుభాష్ చంద్రబోస్ తెలంగాణ సాయుధ రైతంగా పోరాటంవిప్లవ పాఠాలతో, జాతీయోద్యమ పోరాటాల స్ఫూర్తి తోటి, భారతదేశంలో జరిగిన అనేక కార్మిక రైతు పోరాటాలు స్ఫూర్తితో జాతీయస్థాయిలో ఎది గాడని ఆయనన్నారు.ప్రజా పోరాటాలలో అనేకమంది అమరులు తమ ప్రాణాలను త్యాగం చేశారని వారి త్యాగాలను వృధా పోనీయకుండా ముందుకు తీసుకుపోవాలని రాయల సుభాష్ చంద్రబోస్ ఆకాంక్షించారని ఆయన అన్నారు. నేడు దేశంలో బిజెపి ఆర్ఎస్ఎస్ పాసిస్తూ మతోన్మాదం తీవ్రంగా పెరిగిపోయి ప్రజల మీద అమానుష దాడులను కొనసాగిస్తున్నదని, నేడు అదే ప్రమాదకర స్థితిలో ఉన్నదని ప్రజలందరూ కూడా వామపక్ష శక్తులందరూ కూడా ఐక్యంగా ఎదుర్కొనాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జాతీయ సహాయ కార్యదర్శి సుభాష్ దేవ్ ప్రసంగిస్తూ రాయల సుభాష్ చంద్రబోస్ నమ్మిన ఆశయాలు సిద్ధాంతాలు సఫలీకృతం కావాలంటే విప్లవశక్తులందరూ కూడా ఐక్యం కావాలని అందుకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కృషి చేస్తుందని,రవి కూడా అదే కోరుకున్నారని ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవడానికి ప్రజలందరూ కూడా ఆయన నడిచిన మార్గంలో ముందుకు నడవాలని ఆయన కోరారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కంట్రోల్ కమిషన్ చైర్మన్ రాయల చంద్రశేఖర్ ప్రసంగిస్తూ, రాయల సుభాష్ చంద్రబోస్ రాయల నాగేశ్వరరావు ప్రజల మీద దాడులు చేస్తున్న భూస్వాములు పెత్తందారి వర్గాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతం చేసి, ప్రశ్నించుటం నేర్పారని, దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా వారన్నారు అని పిలిపునిచ్చారు. తిరుమలాయపాలెం మండలంలో రాయల నాగేశ్వరరావు ప్రజల సమస్యలను పరిష్కరించడంలో గ్రామాభివృద్ధిలో అలుపెరగని పోరాటం చేశారని జూనియర్ కాలేజీ, హైస్కూలు, సంత, హాస్పిటల్అభివృద్ధి కోసం కృషి చేశారని ఆయన అన్నారు. ఈ సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పొలిట్ బ్యూరో సభ్యురాలు కే రమ, పార్టీ జాతీయ నాయకులు కృష్ణ గోగయ్, గోకినేపల్లి వెంకటేశ్వర రావు, రవన్న మెమోరియల్ ట్రస్ట్ జిల్లా చైర్మన్ గుర్రం అచ్చయ్య, సిపిఎం సీనియర్ నాయకులు దొండేటి ఆనందరావు, పార్టీ జిల్లా నాయకులు ఆర్ శివలింగం, పార్టీ పాలెం డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య, పార్టీ డివిజన్ నాయకులు తిమ్మిడి హనుమంతరావు, పార్టీ సీనియర్ నాయకుల పుసులూరి పుల్లయ్య, పిఓడబ్ల్యూ పాలేరు డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి సరోజినీ, మండల నాయకులు పులుగుజ్జు వెంకటస్వామి తదితరులు ప్రసంగించారు.ఈ సభలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కళాకారులు విప్లవ గీతాలు ఆలపించారు. ఆరెంపల వెంకన్న,గొడుగు విజయ్, గొడుగు ముత్తమ్మ,ఎడ్లపల్లి నవీన్, నామా అప్పారావు,కత్తుల మల్లయ్య,నారాయణ, వీరబాబు, మధు, శంకర్, గోకినేపల్లి నరేష్ రామనబోయిన వెంకటేశ్వర్లు, రామనబోయిన నరసన్న, మీగడ సత్యం, మీగడ సైదులు, కలపాల జయమ్మ, కల్పన, వెంకటమ్మ, భారతమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత సదస్సును విజయవంతం చేయాలి

**- జన సమితి రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్ లక్ష్మి, ప్రధాన కార్యదర్శి ముత్తు గీతాంజ**




జవహర్ నగర్(ప్రశ్న న్యూస్) అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చ్ 11న హైదరాబాద్ నాంపల్లిలోని తెలంగాణ జన సమితి కార్యలయంలో నిర్వహించే ఉపాధి అవకాశాలు మహిళా సాధికారత సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ మహిళా జన సమితి రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్ లక్ష్మి, ప్రధాన కార్యదర్శి ముత్తు గీతాంజలి అన్నారు. శనివారం పార్టీ రాష్ట్ర కార్యలయంలో ఉపాధి అవకాశాలు మహిళా సాధికారత సదస్సు కరపత్రాన్ని వారు ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల హక్కుల సాధన కోసం మహిళా జన సమితి పనిచేస్తుందన్నారు. కుటుంబ వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్న మధ్యపానాన్ని నిషేదించుకునే అధికారం గ్రామ పంచాయితీలకు ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. 57 ఏళ్లు నిండడిన మహిళలకు వెంటనే ఆసరా పించన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు కావల్సిన హక్కులను సాధించేందుకే ఈసదస్సు నిర్వహిస్తున్నామని, మహిళలందరూ అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి అరికెల స్రవంతి, ఆర్గనైజింగ్ సెక్రటరి వున్ననీల, హన్మంత్ రెడ్డి, రాంచందర్, సురేష్, పరేష్ సాయితేజ తదితరులు పాల్గొనారు.

## బిజెపి మండల అధ్యక్షుడు రేసులో గుండా ఉపేందర్ రెడ్డి.?



పాలేరు( ప్రశ్న న్యూస్) భారతీయ జనతా పార్టీ కూసుమంచి మండల అధ్యక్షుడు రేసులో ఆ పార్టీ సీనియర్ నాయకుడు గుండా ఉపేందర్ రెడ్డి ముందు వరుసలో ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.బిజెపి మండల శాఖకి కొత్త అధ్యక్షుడి ఎన్నిక అనివార్యమైన పరిస్థితిలో ఆయన ఎంపిక లాంచన ప్రాయమేనని తెలుస్తుంది.స్థానికుడైన ఉపేందర్ రెడ్డి 2006 నుండి 2013 వరకు బిజెపి మండల కన్వీనర్ గా పనిచేశారు.పార్టీ కష్టకాలంలో బాధ్యతతో పని చేసి పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేశారు.పలు ప్రజా సమస్యల పై పోరాడిన ఆయన పెద్ద ఎత్తున యువతను పార్టీలో చేర్పించారు.ఉన్నత విద్యావంతుడు,వివాద రహితుడుగా పేరు పొందిన ఉపేందర్ రెడ్డి కేంద్ర మంత్రి,పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డితో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండటం ఆయనకి కలిసి వచ్చే అంశాలు.దీనికి తోడు కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీదర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ,పాలేరు నియోజక వర్గ సీనియర్ నాయకుల అండదండలు ఉండడం ఉపేందర్ రెడ్డికి అదనపు బలం.ఈ మేరకు రేపో మాపో పార్టీ అధిష్టానం అధికారకంగా ప్రకటించే అవకాశం ఉంది.

## శ్రీ ఏడుపాయల వనదుర్గ భవాని అమ్మవారిని దర్శించుకున్న నర్సాపూర్ శాసన సభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )శనివారం నర్సాపూర్ శాసన సభ్యురాలు. సునీత లక్ష్మారెడ్డి ఏడుపాయల అమ్మవారి దర్శనానికి విచ్చేశారు పాలకమండలి సభ్యులు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు శాసనసభ్యులను ఆశీర్వదించి, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూవనదుర్గ భవాని అమ్మవారిని దర్శించుకోవడం జరిగిందని అమ్మవారి ఆశీస్సులతో ఈ ప్రాంతమంతా సుభిక్షంగా ఉండాలనికోరుకున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి మోహన్ రెడ్డి, చైర్మన్ బాల గౌడ్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య డిపిఓ యాదయ్య తాసిల్దార్ లక్ష్మణ్ బాబు. కొల్చారం జడ్పిటిసి ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్. కొల్చారం ఎంపీపీ మంజుల కాశీనాథ్ , కొల్చారం మండలం గౌడ సంఘం అధ్యక్షుడు నాయిని వెంకట్ గౌడ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయంలో టాటా టెక్నాలజీస్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.



**మంథని( ప్రశ్న న్యూస్ )** పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఐటి. పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు .ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇతర అధికారులు.రాష్ట్రంలోని 65 ఐటీఐలలో అధునాతన సాంకేతిక నైపుణ్య శిక్షణ కేంద్రాల.స్కిల్లింగ్ సెంటర్ల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్న టాటా గ్రూప్ కంపెనీ.సంబంధిత ఎంవోయూ పత్రాలపై సంతకాలు చేసిన అధికారులు.రాష్ట్రంలోని ప్రభుత్వ ఐటీఐలను అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేయనున్న టాటా టెక్నాలజీస్ లిమిటెడ్.ప్రభుత్వ భాగస్వామ్యంతో ఈ కొత్త ప్రాజెక్టును చేపడుతున్న టాటా టెక్నాలజీస్ కంపెనీ.9 లాంగ్ టర్మ్, 23 షార్ట్ టర్మ్ కోర్సులతో పాటు నైపుణ్యాల మధ్య అంతరాన్ని తగ్గించే బ్రిడ్జి కోర్సుల నిర్వహణ.ఈ 2024-25 విద్యాసంవత్సరం నుంచే ప్రాజెక్టు అమలుకు సన్నాహాలు చేస్తున్న ప్రభుత్వం.

# అటు ముస్లిం మైనార్టీలు,ఇటు ఉద్యమకారులు

- దూరమైన ఫలితం, బిఆర్ఎస్ ఓటమి
- బి ఆర్ ఎస్ బాటలోనే కాంగ్రెస్
- ప్రతి పార్టీకి.. మైనార్టీలే ఓటు బ్యాంక్
- ఎవరికీ పట్టని ముస్లింల ప్రాతినిధ్యం
- గ్రంథాలయ చైర్మన్ లకే ముస్లింలు పరిమితం
- బీ.ఎస్.పి తో బిఆర్ ఎస్ .. దేనికి సంకేతం



**ఖమ్మం (ప్రశ్న న్యూస్)** చరిత్ర నుండి పాఠాలు, గుణ పాఠాలు నెర్చుకొనని జాతి ఏ విధంగా మనుగడను సాధించా లేదో అదేవిధంగా పార్టీలు కూడా తమ మనుగడను సాధించలేవనేది అక్షర సత్యం. ఆ మనుగడ సుదీర్ఘకాలంగా సాగటం ఎక్కడా లేదు. దశాబ్ద కాలం తెలంగాణలో అప్రతిహతంగా పరిపాలన కొనసాగించిన ఒకనాటి టిఆర్ఎస్ నేటి బిఆర్ఎస్ ఈ కాలం అంతా శవంలా పడి ఉన్న కాంగ్రెస్ గెలుపు ఓటముల అంశంలో చరిత్ర చెప్పిన పాఠం, గుణపాఠం నేర్చుకోలేదని ప్రస్తుత పరిస్థితులు స్పష్టం చేస్తున్నాయని 1969 నాటి తొలి తెలంగాణ ఉద్యమకారుడు , సీనియర్ అడ్వకేట్ మహమ్మద్ జహీర్ అలీ పేర్కొంటున్నారు. గత పది సంవత్సరాల కాలం నుండి బిఆర్ఎస్ రాష్ట్రంలో అప్రతిహతంగా పరిపాలన కొనసాగించిన తీరు ఎన్నికల ముంగట అత్యంత బలహీనంగా ఉన్న కాంగ్రెస్ ఎన్నికలలో బలం పుంజుకొని , అధికార పీఠాన్ని అధిరోహించడం ముస్లిం మైనార్టీల కీలకపాత్ర తెలంగాణ ఉద్యమకారుల పరిస్థితి సంక్షేమ పథకాలలో బిఆర్ఎస్ నాయకుల , అధికారుల పాత్ర ల పై సమగ్ర విశ్లేషణ అనంతరం వచ్చిన విషయాలనుండి అటు టిఆర్ఎస్ టు కాంగ్రెస్ పార్టీ నేర్చుకోలేదనే అనిపిస్తోంది. తన పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ముస్లిం మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ల కల్పనకు హామీని ఇచ్చింది. అహామీని నెరవేర్చే ఏ ప్రయత్నం తలపెట్టలేదు. తాను చెప్పిన 12 శాతం రిజర్వేషన్ల అంశాన్ని పార్టీ పదవులలో ,ప్రభుత్వ పదవులలో కూడా ముస్లిం మైనార్టీల ప్రాతినిధ్యం విషయంలో ఎటువంటి చిత్తశుద్ధి ప్రదర్శించలేదు. ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఎంపీలు రాజ్యసభ మెంబర్లు స్థానిక సంస్థలలో ఇతర కార్పొరేషన్ల కేటాయింపులలో సముచిత న్యాయం చేయలేదు. కేవలం గ్రంథాలయా పదవులలో మాత్రమే కేటాయించి , ముస్లిం మైనార్టీలకు గొప్పగా ఏదో చేస్తున్నట్లు అవును తమకు న్యాయం చేస్తున్నారు. అనే భ్రమ కల్పిస్తున్నారు. గెలుపు లు అధికం ఓటములు స్వల్ప స్థాయిలో ఉన్నప్పుడు పార్టీలో అహం పెరగటం పాలకులు నియంతలుగా వ్యవహరించటం కద్దు. విపక్షాల పట్ల బీఆర్ఎస్ అధినేత దురుసురు ప్రవర్తన ,అధిక ప్రసంగం పార్టీకి ఏ విధమైన చేటు ను తీసుకొచ్చాయో గమనించదగ్గ అనేక అంశాల్లో ఒక ముఖ్యమైన అంశం. కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ బిఆర్ఎస్ వంటి ప్రాంతీయ పార్టీ ఇతర జాతీయ పార్టీలైన సిపిఎం సిపిఐ లు గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పరిపాలించిన తెలుగుదేశం వంటి ప్రాంతీయ పార్టీ సైతం ముస్లిం మైనార్టీలకు ఓటు బ్యాంకు గాని సూసైడ్ తప్ప వాడికి సుమ జీవిత ప్రాధాన్యత ప్రాధాన్యత ఇవ్వలేదు. ప్రస్తుతం చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టు కున్న చందంగా టిఆర్ఎస్ బీఎస్పీతో అంటకాగడం.. ఓటమితో ఆ పార్టీ ఎంత కుదేలైందో ఆ పార్టీ బలం, బలహీనత ఇట్టే అర్థమవుతుంది. లోక్ సభ పై అన్ని సర్వేల లో బీఆర్ఎస్ దారుణ ఓటమి దిశగా అంటూ వస్తున్న వార్తల నేపథ్యంలో బీఎస్పీ తో పొత్తులు అన్నది కూడా ప్రజలు గ్రహిస్తున్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు ప్రాధాన్యత , జనాభా దామాషా ప్రకారం సీట్లు, పదవులు ప్రజాస్వామిక భావన ఆ డిక్లరేషన్, ఈ డిక్లరేషన్ ఇలా ఎన్ని చెప్పినా ఆయా రాష్ట్రాల నాయకులు ఆధిపత్య కులాల ప్రభావం మేరకే పంపిణీ కార్యక్రమాలు ఉంటాయన్న నగ్నసత్యం మరో మారు తెలంగాణలో స్పష్టమవుతుందని జహీర్ అలీ పేర్కొంటూ పేర్కొంటున్నారు. ఇప్పటివరకు తెలంగాణ అసెంబ్లీలో ఒక మైనార్టీ మంత్రి లేకపోవడం ఎలాంటి సంకేతాలు పంపుతుందో గమనించాలని జహీర్ అలీ హితవు పలుకుతున్నారు. ఇదే సమయంలో సెక్యులరిజం ముసుగు కప్పుకున్న పార్టీలు తమ సెక్యులరిజం విషయంలో చిత్తశుద్ధి ప్రదర్శించాలి. తెలంగాణలో తప్పనిసరిగా రెండు నుంచి మూడు ఎంపీ స్థానాలు గెలుచుకునే సత్తా మైనార్టీ అభ్యర్థులకు ఉందని , ఆయా నిజ వర్గంలో ముస్లిం పాపులేషన్ కూడా అధికంగా ఉన్న విషయం పరిగణలో తీసుకోవాలని జహీర్ అలీ డిమాండ్. అలా కాని పక్షంలో వెలమ దొరల పాలన పోయి రెడ్డి దొరల పాలన వచ్చి ందని ప్రజలు భావిస్తే ప్రమాదం. ఇప్పటికే 45 ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచారని , అలాగే వివిధ రకాల పదవులలో కూడా రెడ్లకే ప్రాధాన్య నత కల్పిస్తున్నారని ఆరోపణలు, విమర్శలు వెలువెత్తుతున్న అంశాన్ని గమనంలో తీసుకోవాలి. రాష్ట్రంలో పాలన పగ్గాలు చేపట్టిన కాంగ్రెస్ పార్టీ తన మొదటి మూడు నెలల పరిపాలనలో ఇంటెలిజెన్స్ చీఫ్ గా శివధర్ రెడ్డి , అడ్వకేట్ జనరల్ గా సుదర్శన్ రెడ్డి , అడిషనల్ అడ్వకేట్ జనరల్ రజనీకాంత్ రెడ్డి, హైదరాబాద్ సిపిగా శ్రీనివాస్ రెడ్డి, సీఎం పర్సనల్ పీ ఏ గా జైపాల్ రెడ్డి ,సిఎం సి సీ ఎస్ ఓ గా చక్రవర్తి రెడ్డి , ప్రెస్ కౌన్సిలింగ్ చైర్మన్గా కే. శ్రీనివాస్ రెడ్డి , ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ గా చిన్నారెడ్డి ,పి ఎస్ సి చైర్మన్గా మహేందర్ రెడ్డి ,ప్రభుత్వ న్యాయ సలహాదారుడి గా వేం. నరేందర్ రెడ్డి , సీఎం సెక్రటరి గా చంద్రశేఖర్ రెడ్డి ,సీఎం ఓఎస్ డి గా అజిత్ రెడ్డి ,సి పి ఆర్ ఓ గా అయోధ్య రెడ్డి లకు ప్రాధాన్యత పోస్టులు కట్ట బెట్టడం ముస్లిం మైనార్టీలకు విస్మరించడం తప్పుడు సంకేతాలు పంపుతోందన్నారు. అసెంబ్లీ ఎన్నికల లో చేసినా తప్పులు దిద్దుకొని కనీసం 2 పార్ల మెంట్ సీట్లను ముస్లిమ్ మైనార్టీలకు ఇవ్వాలని జహీర్ అలీ డిమాండ్ చేస్తున్నారు.

## రాయదుర్గం పోలీసు స్టేషన్ పరిధిలో యువకుడి దారుణ హత్య




శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) రాయదుర్గం పోలీసు స్టేషన్ పరిధిలోని మణికొండలో ఓ యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. మద్యం మత్తులో ఉన్న యువకుల మధ్య ఓ యువతి విషయంలో ఏర్పడిన వివాదం హత్యకు దారితీసింది. నగరంలోని టోలిచోకీలో నివాసం ఉండే విశాల్ సింగ్ గతంలో మణికొండలో నివాసం ఉండే యువతిని ప్రేమిస్తున్నానని వెంటపడ్డాడు. పెద్దలు కల్పించుకొని విశాల్ సింగ్ ను మందలించారు. శుక్రవారం విశాల్ సింగ్ కు ఫోన్ చేసిన యువతి సోదరుడు శ్యామ్ మణికొండకు రమ్మన్నాడు. మణికొండలో విశాల్ సింగ్ తో కలిసి శ్యామ్ అతని స్నేహితులు భయ్యా, అర్జున్, సుమన్, రాజేష్,సోని, అరుణ్ లు మద్యం సేవించారు. మద్యం మత్తులో శ్యామ్ సోదరి విషయం రావడం, విశాల్ సింగ్ అసభ్యంగా మాట్లాడటంతో ఇద్దరి మధ్య ఘర్షణ చెలరేగింది. ఈ క్రమంలో శ్యామ్ అతని స్నేహితులు విశాల్ సింగ్ మీద కర్రలతో దాడి చేయడంతో విశాల్ తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన విశాల్ సింగ్ ను పోలీసులు చికిత్స కోసం ఆసుపత్రికి తరలించగా మృతిచెందాడు. విశాల్ ను హత్య చేసిన శ్యామ్, అతని స్నేహితులు పరారయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టగా, నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టారు.

## కొందరికి శాకాహారం మరికొందరికి మాంసాహారం

**- మేము భక్తకన్నప్ప వారసులం**

**- మహాశివరాత్రి రోజు మాంసం తినడం మా ఆచారం**



సిరికొండ(ప్రశ్న న్యూస్)నిజామాబాద్ జిల్లా రూరల్ పరిధిలో గల సిరికొండ మండల్ లొంక రామేశ్వరాలయం వద్ద కొన్ని జాతుల వారు యాటలను (మేకలను) కోయడం ఆనవాయితీ భక్తకన్నప్ప వారసులమని మహాశివరాత్రి రోజు మాంసం తినడం మొక్కులు చెల్లించుకుంటారు భక్తులు ఉపవాస దీక్షలో శివుడుని ఆరాధిస్తారు అట్లాంటిది ఒక పవిత్ర పుణ్యక్షేత్రంలో గొర్లు మేకలను కోస్తారంటే మరి ఆచార్యమే కదా. కానీ మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సిరికొండ మండలంలోని శ్రీ లొంకా రామలింగేశ్వర స్వామి సన్నిధిలో ఒక వర్గానికి చెందినవారు గొర్లు మేకలను కోయడం ఆనవాయితీగా వస్తుంది వర్గానికి చెందినవారికి తమ ఆరాధ్య దైవంగా భావించే ఈ లొంకా రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేసి మేకలను కోసి తమ మొక్కులు చెల్లించుకుంటారు. ఇది తర తరాల నుండి తమ పెద్దల నుండి వస్తున్న ఆచారం అని ఈ వర్గానికి చెందినవారు తెలిపారు. ఇక్కడ మేకలను కోళ్లను కోస్తేనే తమ కోరిన కోరికలు నెరవేరి పిల్లా పాపాలతో సుఖ సంతోషాలతో ఉంటామని వారి నమ్మకం.

# సంపాదకీయం

## అన్నీ రాష్ట్రాలకు, సార్వత్రిక ఎన్నికలు సాధ్యమా...

మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత పదేళ్లల్లో అనేక కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటూ మార్పులకు శ్రీకారం చుడుతోంది. అందులో భాగంగా ఒకే దేశం-ఒకే ఎన్నిక నినాదంతో దేశవ్యాప్తంగా ఒకేసారి అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించే దిశగా అడుగులు వేస్తోంది. దీనికి సంబంధించి సాధ్యాసాధ్యాలపై పరిశీలించేందుకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆధ్వరంలో ఒక ఉన్నతస్థాయి కమిటీని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిటీ గత కొద్ది నెలలుగా జమిలీ ఎన్నికల సాధ్యాసాధ్యాలపై పరిశీలన చేపడుతుండగా.. త్వరలోనే కేంద్ర ప్రభుత్వానికి నివేదికను అందచేయనుందని తెలుస్తోంది.ఎన్నికలు సాధ్యమా? కాదా? ఒకవేళ నిర్వహించాలనుకుంటే ఎలాంటి రాజ్యంగ సవరణలు చేయాలి? అనే అంశాలను కోవింద్ కమిటీ పరిశీలించింది. వీటిపై ఒక నివేదికను తయారుచేసే పనిలో నిమగ్నమైంది. ఇందులో పలు సిఫార్సులు చేసింది. 2029 నాటికి జమిలీ ఎన్నికలు జరపాలంటే ఎలాంటి మార్పులు చేయాలి? రాష్ట్రాల అసెంబ్లీల పదవీకాలం పొడిగించాలంటే ఏం చేయాలి? అనే దానిపై కేంద్రానికి పలు సూచనలు చేయనున్నారు. అలాగే లోక్‌సభ, అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికలన్నింటికీ ఉమ్మడి ఓటు జాబితా ఉండాలని కోవింద్ కమిటీ సిఫార్సు చేయనుందని తెలుస్తోంది. రాష్ట్రపతి పాలన విధించడానికి ఆర్టికల్ 356, అసెంబ్లీల వ్యవధికి సంబంధించి ఆర్టికల్ 172, అసెంబ్లీల రద్దుకు సంబంధించి ఆర్టికల్ 174, లోక్‌సభ రద్దుపై ఆర్టికల్ 85, పార్లమెంట్ సభల వ్యవధికి సంబంధించి ఆర్టికల్ 83తో పాటు ప్రజాప్రాతినిధ్య చట్టంలో పలు మార్పులు చేయాలని సిఫార్సు చేసినట్లు సమాచారం.ఇప్పటికే జమిలీ ఎన్నికలపై విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ రుతురాజ్ అవస్థీ ఆధ్వర్యంలోని న్యాయ కమిషన్ కేంద్రానికి పలు సూచనలు చేసింది. దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు రాజ్యంగంలో కొత్త చాప్టర్‌ను చేర్చాలని సిఫార్సు చేసింది. న్యాయ్ కమిషన్ నివేదికను ఇప్పటికే కేంద్రం పరిశీలించింది. మరింతగా దీనిపై అధ్యయనం కోసం మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్యంలో గత ఏడాది సెప్టెంబర్‌లో కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ వివిధ పార్టీలతో పాటు జడ్జీలు, మేధావులతో సమావేశమైంది. అన్ని వర్గాల నుంచి అభిప్రాయాలు స్వీకరించి రిపోర్ట్‌ను రెడీ చేసింది. మరికొద్దిరోజుల్లో ఈ రిపోర్ట్‌ను కేంద్ర ప్రభుత్వం ముందు ఉంచనుంది. ఈ నివేదిక ఆధారంగా జమిలీ ఎన్నికలపై కేంద్రం నిర్ణయం తీసుకోనుంది. 2029 మే లేదా జూన్ నెలలో దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని కేంద్రం చూస్తోంది.దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు జరపాలంటే ఎన్నికల సంఘం ముందు అనేక సవాళ్లు ఉంటాయి. ఈవీఎంలు, సిబ్బంది, భద్రత వంటివి కష్టతరంగా మారతాయి. జమిలీ ఎన్నికలు నిర్వహించాలంటే ఈవీఎంల కోసం ప్రతీ 15 ఏళ్లకు రూ.10 వేల కోట్లు ఖర్చు అవుతుందని ఈసీ అంచనా వేసింది. అలాగే ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే పర్యవేక్షణ కూడా కష్టమవుతుంది. దీంతో వీటిపై ఈసీ కూడా పరిశీలన చేపడుతోంది. రామ్‌నాథ్ కమిటీ ఈసీకి ఎలాంటి సిఫార్సులు చేస్తుందనేది కీలకంగా మారింది.ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికల కోసం దేశవ్యాప్తంగా సుమారు 11.8 లక్షల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుందని ఈసీ అంచనా వేసింది. ఈ నేపథ్యంలో దేశ వ్యాప్తంగా ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాల్సి వస్తే ప్రతి పోలింగ్ స్టేషన్‌కు రెండు సెట్ల ఈవీఎంలు (ఒకటి లోక్‌సభ స్థానానికి, మరొకటి అసెంబ్లీ నియోజకవర్గానికి) అవసరమవుతాయని తెలిపింది. పని చేయని ఈవీఎంల స్థానంలో నిర్దిష్ట సంఖ్యలో అదనపు ఈవీఎంలతోపాటు ఈవీఎంల సంఖ్యకు అనుగుణంగా కంట్రోల్ యూనిట్లు (సీయూలు), బ్యాలెట్ యూనిట్లు (బీయూలు), ఓటర్-వెరిఫైబుల్ పేపర్ ఆడిట్ ట్రయల్ (వీవీపీఏటీ) మెషిన్లు అవసరమని ఈసీ పేర్కొంది.మరోవైపు వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని ఏకకాల ఎన్నికలకు అవసరమైన కనీస ఈవీఎంలతోపాటు 46,75,100 బీయూలు, 33,63,300 సీయూలు, 36,62,600 వీవీపీఏటీలు అవసరమవుతాయని ఈసీ తెలిపింది.

2023 నాటి రేట్ల ప్రకారం బీయూ ధర రూ. 7,900, సీయూ ధర రూ. 9,800, వీవీపీఏటీ యూనిట్ రూ. 16,000 కలుపుకుని ఒక్కో ఈవీఎం యూనిట్ ధర రూ.33,700గా అంచనా వేసింది.కాగా, అదనపు పోలింగ్ బూత్‌ల ఏర్పాటు, భద్రతా సిబ్బంది, ఈవీఎంల భద్రతా స్థలాలు, వాహనాలు కూడా అవసరమని ఈసీ తెలిపింది. అలాగే రాజ్యాంగంలోని ఐదు ఆర్టికల్స్‌ను సవరించాలని పేర్కొంది. ఈ స్థాయిలో ఈవీఎంలు సమకూర్చుకుని ఆ మేరకు ఏర్పాట్లు చేసుకుంటే 2029లో దేశవ్యాప్తంగా ఏక కాలంలో ఎన్నికలు నిర్వహించవచ్చని వెల్లడించింది.

ఒకే దేశం, ఒకే ఎన్నికకు సంబంధించి న్యాయ మంత్రిత్వ శాఖ అడిగిన ప్రశ్నలకు గత ఏడాది ఫిబ్రవరిలో ఈ మేరకు ఈసీ నివేదిక ఇచ్చింది.

# ఈ 8 వినాయక మందిరాలను దర్శిస్తే ఎంతటి కష్టాలైనా తొలగిపోవాల్సిందే



**మహారాష్ట్రలో పుణె, అహ్మద్‌నగర్, రాయ్‌గఢ్ జిల్లాల్లో స్వయంభువులుగా పేర్కొనే ఎనిమిది వినాయక మందిరాలు ఉన్నాయి. మయూరేశ్వర్ మొదలుకొని మహాగణపతి వరకు వరుసగా ఈ ఎనిమిది మందిరాలను దర్శించుకోవడం ఆనవాయితీ. మహాగణపతి ఆలయం తర్వాత మళ్లీ మోరేశ్వర్‌ను దర్శించుకోవడంతో అష్ట వినాయక పరిక్రమ పూర్తవుతుంది. ఇలా చేస్తే అష్ట వినాయకుల అనుగ్రహంతో అష్టకష్టాలూ తొలగిపోయి, సకల శుభాలనూ పొందుతారనేది భక్తుల విశ్వాసం.**

### మోరేశ్వరుడు



పుణె నుంచి 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న మోర్‌గావ్‌లో కొలువుదీరిన గణపతి మోరేశ్వర్ లేదా మయూరేశ్వర్. ఈ పట్టణం ఒకప్పుడు నెమళ్ల (మయూరాలు)కు ప్రసిద్ధిచెందిందని, అందుకే మోర్‌గావ్ అనే పేరు వచ్చిందని అంటారు. అంతేకాకుండా, సాధారణంగా నెమలి కుమారస్వామి వాహనం. ఇక్కడ మాత్రం ఆయన అన్న గణపతి నెమలి వాహనుడై కొలువుదీరడం విశేషం. సింధువు అనే రాక్షసుణ్ని సంహరించడానికి గణపతి మయూరేశ్వరుడిగా అవతరించాడని కథ ప్రచారంలో ఉంది.

### సిద్ధివినాయకుడు



ఈ ఆలయం అహ్మద్‌నగర్ జిల్లాలోని సిద్ధటేక్‌లో ఉంది. ఎనిమిది వినాయక మందిరాల్లో ఏడింటిలో వినాయకుడి తొండం ఎడమ వైపు తిరిగి ఉండగా, ఒక్క సిద్ధటేక్‌లో మాత్రం కుడివైపు తిరిగి



ఉంటుంది. పేరులో ఉన్నట్లుగానే ఇక్కడి వినాయకుడు భక్తుల కోరికలను తీర్చే కామధేనువు.

### బల్లాలేశ్వరుడు

ఈ మందిరం రాయ్‌గఢ్ జిల్లా పాలి గ్రామంలో ఉంది. తన భక్తితో వినాయకుడిని మెప్పించిన బల్లాలుడు అనే యువకుడి పేరుమీద ఇక్కడి స్వామికి, 'బల్లాలేశ్వర్' అనే పేరు నిలిచిపోయింది. తమ కోరికలు నెరవేరడానికి అకుంఠిత భక్తితో భక్తులు ఈ ఆలయాన్ని సందర్శిస్తారు.

### వరద వినాయకుడు


పుణెకు దగ్గర్లో ఉన్న మహద్ గ్రామంలో కొలువుదీరిన మూర్తి వరద వినాయకుడు. పేరులో ఉన్నట్లుగానే ఇక్కడి స్వామి తన దగ్గరికి వచ్చే భక్తులకు విజయాలను ప్రసాదిస్తాడు. ఇక్కడ ఆలయంలో నందాదీపంగా పిలిచే ఒక నూనె దీపం 1892 నుంచి అఖండంగా వెలుగుతూ ఉందని విశ్వసిస్తారు.

### చింతామణి గణపతి



ఈ ఆలయం పుణె నుంచి సుమారు 25 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఓసారి కపిల మహర్షి కోసం గణపతి గుణాసురుడితో పోరాడాల్సి వస్తుంది. భీకరమైన యుద్ధం తర్వాత చింతామణి సాయంతో అందులో వినాయకుడు గెలుస్తాడు. అందుకే చింతామణి గణపతి అనే పేరు స్థిరపడిపోయింది. ఇక్కడి స్వామిని మనస్ఫూర్తిగా ఆరాధిస్తే కోరిన కోరికలు తీరుతాయని





నమ్ముతారు.

### గిరిజాత్మజుడు

పుణె సమీపంలోని లేన్యాద్రి గుహల్లో కొలువుదీరిన గణపతే గిరిజాత్మజుడు. గిరిజాదేవి పార్వతి కొడుకు కోసం ఇక్కడ తపస్సు



చేసిందని ఐతిహ్యం. అందుకే ఇక్కడి స్వామికి గిరిజాత్మజుడు అనే పేరు వచ్చింది. మిగిలిన మూర్తులకు భిన్నంగా, గుహ కుడ్యానికి మలచిన రూపాన్ని కలిగి ఉంటాడు ఇక్కడి స్వామి. 18 గుహల సముదాయంలో 7వ గుహలో గిరిజాత్మజుడు కొలువై ఉన్నాడు.

### విఘ్నహరేశ్వరుడు

పుణె నాసిక్ మార్గంలో ఓజార్ పట్టణంలో వెలసిన దేవుడు విఘ్నహరుడు. విఘ్నాసురుడు అందరికీ విఘ్నాలు కలిగించేవాడు. అయితే గణపతి చేతిలో ఓడిపోవడంతో విఘ్నాసురుడు క్షమించమని స్వామి కాళ్లమీద పడతాడు. తన పేరు గణపతితో కలిసి ఉండాలని వరం కోరుకుంటాడు. అలా ఇక్కడి దేవుడికి విఘ్నహరేశ్వరుడు అనే పేరు నిలిచిపోయింది.



చేపట్టిన పనుల్లో ఆటంకాలు తొలగిపోవాలనుకునే వాళ్లు విఘ్నహరుణ్ని పూజిస్తారు.

### మహాగణపతి

పుణెకు 50 కిలోమీటర్ల దూరంలో రంజన్‌గావ్‌లో కొలువుదీరాడు. ఇక్కడి దేవుడిని మహాగణపతి రూపంలో కొలుస్తారు. త్రిపురాసుర సంహారానికి ముందు పరమేశ్వరుడు తనకు విఘ్నాలు కలగకుండా ఉండటానికి ఇక్కడే తన కొడుకైన గణపతిని ప్రార్థించాడని స్థల పురాణం.

# డెంగ్యూ నుంచి త్వరగా బయటపడేసే ఈ ఫుడ్ ఐటమ్స్ మీకు తెలుసా..?

ప్రతి ఏడాది భారీ సంఖ్యలో జనం డెంగ్యూ బారిన పడుతున్నారు. డెంగ్యూ దోమల సంతతి పెరగడానికి నిలువ నీరు కారణమవుతున్నది. ఒకవేళ మీరు డెంగ్యూ బారినపడితే తిరిగి కోలుకునే వరకు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. లేదంటే ప్రాణాలకే ప్రమాదం. మీరు ఎంత త్వరగా డెంగ్యూ నుంచి కోలుకుంటారనేది మీరు తీసుకునే ఆహారంపై కూడా ఆధారపడి ఉంటుంది. కాబట్టి డెంగ్యూ బారీ నుంచి సత్వరమే బయటపడేసే కొన్ని ఆహార పదార్థాల గురించి ఇక్కడ తెలుసుకుందాం..


**1. కొబ్బరి నీళ్లు :** డెంగ్యూ బారిన పడితే శరీరం బాగా డీ హైడ్రేషన్‌కు గురవుతుంది. ఈ సమస్య నుంచి గట్టెక్కడానికి కొబ్బరి నీళ్లు బాగా తోడ్పడుతాయి. కాబట్టి డెంగ్యూ రోగులకు వైద్యులు కొబ్బరి నీళ్లు తాగాలని సూచిస్తుంటారు.

**2. పొప్పడి ఆకుల రసం** పొప్పడి ఆకుల రసం కూడా డెంగ్యూ చికిత్సలో బాగా పనిచేస్తుంది. డెంగ్యూ రోగి పొప్పడి ఆకుల రసం తీసుకోవడం వల్ల ప్లేట్‌లెట్ కౌంట్ మెరుగుపడుతుంది. అదేవిధంగా రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. మంచి ఫలితం రావాలంటే డెంగ్యూ పేషెంట్ పొప్పడి ఆకుల రసాన్ని నీటితో కలిపి రోజుకు రెండుమూడు సార్లు తీసుకోవాలి.

**3. మేక పాలు** మేక పాలలో సెలెనియం పుష్కలంగా ఉంటుంది. రోగనిరోధక వ్యవస్థ సక్రమంగా పనిచేయడంలో సెలెనియం కీలకపాత్ర పోషిస్తుంది. శరీరంలో వైరస్‌లు వృద్ధి చెందకుండా కూడా సెలెనియం తోడ్పడుతుంది. కాబట్టి డెంగ్యూ పేషెంట్‌లు త్వరగా కోలుకోవడానికి మేక పాలు తీసుకోవడం చాలా ముఖ్యం.

**4. కివీ ఫ్రూట్** డెంగ్యూ పేషెంట్ కివీ పండును ఆహారంలో తీసుకోవడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఎందుకంటే ఇది శరీరంలో రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది. అంతేగాక ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి తోడ్పడుతుంది.

**5. వేప ఆకులు :** వేప ఆకులలో ఎన్నో ఔషధ గుణాలున్నాయి. ఇవి వైరస్‌ల వృద్ధిని, వ్యాప్తిని అరికట్టడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి. డెంగ్యూ చికిత్సలో ప్రకృతి సిద్ధమైన ఔషధంగా వేప







ఆకులు పనిచేస్తాయి.

# జగిత్యాలలో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణిలో ఉద్రిక్తత

**- కాంగ్రెస్ బిఆర్ఎస్ మధ్య ఘర్షణ**

**జగిత్యాల** జగిత్యాలలో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణిలో ఉద్రిక్తత నెలకొంది. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సమక్షంలో ఇరువర్గాల వాగ్వివాదం.. తోపులాటకు దిగారు. ఎమ్మార్వో ఆఫీస్ లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ రసాభాసగా మారింది. ప్రోటోకాల్ పై ఇరు వర్గాల మధ్య గొడవ జరిగింది.ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి బిఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు ను సముదయించారు.

బిఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ సంక్షేమ కార్యక్రమల గురించి వివరించేప్పుడు కాంగ్రెస్ కార్యకర్తలుఅడ్డుకున్నారు. ప్రతిగా బిఆర్ఎస్ కార్యకర్తలు నినాదాలు చేయడంతో పరస్పరం వాగ్వివాదం జరిగింది. తోపులాటలు, ఘర్షణ వాతావరణం నెలకొంది. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ ఇరువర్గాల కార్యకర్తలను సముదయించారు. జీవన్ రెడ్డి జోక్యంతో ఆందోళన సద్దుమణిగింది.

# పొత్తుల్లేవు..ఒంటరిగానే పోటీకి డాక్టర్ కెపి పాల్

బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కెపి పాల్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బాబు మోహన్ పాల్గొన్నారు. పాల్మాటలాడుతూ తెలంగాణ లో పార్లమెంట్ ఎన్నికల్లో ఏ పార్టీతో అయిన పొత్తు పెట్టుకోడానికి సిద్ధంగా ఉన్నాం. వరంగల్ నుండి బాబు మోహన్ పోటీ చేయనున్నారు. ఏపీలో ఎవరితో పొత్తు లేకుండా అన్ని స్థానాలలో పోటీ చేస్తామని అన్నారు. వైజాగ్ పార్లమెంట్ స్థానం నుండి నేను పోటీ చేస్తున్నానని అన్నారు.బాబుమోహన్ మాట్లాడుతూ బీజేపీ నన్ను గత 5సంవత్సరాలుగా వెళ్లగొట్టారు. వరంగల్ ఎంపీ టికెట్ ఇస్తానన్న లక్ష్మణ్ లిస్టులో నా పేరులేకుండానే కేంద్రానికి పంపారు. దేశం బాగుపడాలని నిరంతరం ప్రజాసేవలో ఉంటున్న కె ఏ పాల్ తో కలసి పనిచేయాలని ప్రజాశాంతి పార్టీలో చేరినా. కె ఏ పాల్ నేతృత్వంలో పని చేసి పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచి పాల్ సేవలు దేశానికి,రాష్ట్రానికి అందేలా విధంగా కృషి చేస్తా. మోడీ ప్రభుత్వం వచ్చినాక దేశాన్ని అప్పుల ఊబిలో ముంచారని అన్నారు.

# భువనగిరి కాంగ్రెస్ టికెట్ చామల కిరణ్‌కు ఇవ్వాలి

**భువనగిరి** భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఇవ్వాలని ఓయూ జేఏసీ నాయకులు నరేందర్ పవార్ కాంగ్రెస్ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఓయూలో మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా భువనగిరి పార్లమెంట్ పరిధిలో కిరణ్ కుమార్ రెడ్డి పార్టీ పటిష్టతకు విశేషమైన కృషి చేశారని తెలిపారు. అలాంటి వ్యక్తికి టికెట్ ఇస్తే భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని అన్నారు.

యువతలో మంచి పేరు ఉన్న నాయకుడు కిరణ్ కుమార్ రెడ్డి అని అలాంటి వ్యక్తికి కాంగ్రెస్ అధిష్టానం టికెట్ కేటాయిస్తే యువత అందరూ ఒక్క తాటిపైకి వచ్చి ఆయన గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో అహర్నిశలు కృషి చేశారని గుర్తుచేశారు.

# ఆటో బోల్తా..ఒకరు మృతి

**- ఐదుగురికి గాయాలు**

**మేడ్చల్** దైవ దర్శన్ కి వెళ్తుండగా ఒకే కుటుంబానికి చెందిన ఆటో బోల్తా పడి ఒక్కరు మృతి చెందగా మరో అయిదుగురికి గాయాలైన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం పటాన్ చెరువు లోని బండ్లగుడా కి చెందిన మల్లేష్ తన కుటుంబం తో సిద్దిపేట జిల్లా కోమరేవెల్లి దర్శనానికి వెళ్తుండగా శనివారం మేడ్చల్ చెక్ పోస్ట్ లోని కిష్టాపూర్ రోడ్ హెచ్ పీ పెట్రోల్ బంకు వద్ద పిల్లర్ ఢీకొని ఆటో బోల్తా పడింది. ఆటో డ్రైవర్ మల్లేష్ (40) అక్కడికక్కడే మృతి చెందగా మల్లమ్మ అనే మహిళ కాలు ఫ్రాక్చర్ అయింది మిగిలిన వారి గాయాల చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రి తరలించారు పోలీసుల సంఘటన స్థలానికి చేరుకొని వివరాలను సేకరిస్తున్నారు.

# ఇష్టం వచ్చిన ధరలకు పుస్తకాలు విక్రయిస్తున్న పల్లవి మోడల్ స్కూల్ యాజమాన్యం

**అల్వాల్** అల్వాల్ హిల్స్ లో పల్లవి మోడల్ స్కూల్ కు సంబంధించిన పుస్తకాలు అధిక ధరలకు విక్రయిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన కు దిగారు. తమ స్కూల్లో కాకుండా పక్క వీధి ఓ అపార్ట్మెంట్లో బుక్ స్టాల్ ఏర్పాటు చేసి నయా దండా మొదలుపెట్టారని తల్లిదండ్రులు చెబుతున్నారు ఇష్టం ఉంటే తీసుకోండి లేకుంటే ఊరుకోండి అని నిర్వహకులు తెలుపుతున్నారు. సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు

# శివ పార్వతుల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి



సిరికొండ(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని శ్రీ లొంక రామలింగేశ్వర ఆలయ క్షేత్రంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి పాల్గొన్నారు. సిరికొండ మండలానికి 7 కిలో మీటర్ల దూరంలో ఉన్న శ్రీ లొంక రామలింగేశ్వర ఆలయంలో శివరాత్రి పర్వదినాన్ని



పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే శివపార్వతుల కల్యాణాన్ని కన్నుల పండగ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే ఆలయంలోని శివలింగానికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి శివపార్వతుల కళ్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించారు. రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన మొదటిసారి శ్రీలొంక రామలింగేశ్వర ఆలయానికి రావడం జరిగిందని కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని రూరల్ లోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో అష్ట ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుని కోరుతున్నామన్నారు. అలాగే మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు మహిళలందరూ అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసి ప్రజా అభివృద్ధికై తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బాకరం రవి, ఎర్రన్న, బాకారం సంతోష్, ముంపెల్లి సాయి రెడ్డి, భాస్కర్ రెడ్డి, ముప్పా గంగారెడ్డి, గడిల శ్రీరాములు, మల్లేష్ యాదవ్, ఆసిఫ్, దేగం సాయన్న, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్మోహన్ రెడ్డి ఆటలు ఇక సాగవు

- **తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే 20 లక్షల ఉద్యోగాలు**
- **జగన్ రెడ్డి అన్ని వర్గాలను మోసం చేశాడు**
- **తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు క్లాస్ వన్ కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి**
- **బద్వేలు మున్సిపాలిటీ టిడిపి అధ్యక్షుడు గుర్రంపాటి వెంగళరెడ్డి**

**బద్వేలు** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆటలు ఇక సాగవని బద్వేలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు తెలుగుదేశం పార్టీ క్లాస్ వన్ కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి బద్వేలు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుర్రంపాటి వెంగళరెడ్డి అన్నారు ఈ మేరకు వారు సోమవారం మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఐదు సంవత్సరాల పాలనను దుయ్యబట్టారు జగన్మోహన్ రెడ్డి నవరత్నాల పేరుతో అన్ని వర్గాలను నాశనం చేసినట్లు ఆరోపించారు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత 20 లక్షలు ఉద్యోగాలు ఇచ్చి నిరుద్యోగులను ఆదుకుంటామని తెలిపారు తెలుగుదేశం జనసేన విజయాన్ని ఎవరు కూడా అడ్డుకో లేరని వారు పేర్కొన్నారు జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు ప్రతి ఏటా జాబ్ కేలండర్ విడుదల చేస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేశాడని ఆరోపించారు ఎన్నికలు దగ్గరికి రావడంతో దగా డీఎస్సీ ప్రకటించారని తెలిపారు రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పుడు నుండి ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రకృతి వనరులను దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు ఆదివారం సత్య సాయి జిల్లా రాప్తాడులో జరిగిన సిద్ధం సభకు రాయలసీమ ప్రాంతం నుంచి వందలాది ఆర్టీసీ బస్సులు తరలించి జనం ఉసురు పోసుకున్నారని విమర్శించారు బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు పడ్డ కష్టాలు అన్నీ ఇన్ని కావానీ అన్నారు జగన్మోహన్ రెడ్డిమంత్రులు ఆ పార్టీ ఎమ్మెల్యేలు నాయకులు కార్యకర్తలు దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు నిరుద్యోగులకు ఎలాంటి ఉపాధి కల్పించలేదని ఆరోపించారుతెలుగుదేశం జనసేన అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ప్రైవేటు రంగంలో నిరుద్యోగులకు 20 లక్షలు ఉద్యోగాలు ఇస్తామని ఈ విషయంలో మాట తప్పేది లేదన్నారు రాష్ట్ర ప్రజలు ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని జగన్మోహన్ రెడ్డికి ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పేందుకు ఓటర్లు అంతా సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు ఉమ్మడి కడప జిల్లాలో వైకాపా నాయకుల్లో ఒకరంటే ఒకరికి సరిపోవడం లేదన్నారు కడుపులో కత్తులు పెట్టుకొని నోసాటితో నవ్వుకుంటూ ప్రజలను అన్ని విధాలుగా మోసం చేస్తున్నారని సూర్యనారాయణ రెడ్డి వెంగళరెడ్డి విమర్శలు చేశారు రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి ఆ పార్టీకి గుణపాఠం తప్పదన్నారు

# మైనర్ బాలికకు లైంగిక వేధింపులు

**- పోలీసులు అదుపులో నలుగురు మైనర్ స్నేహితులు**

**మెదక్** చేగుంటలో ఓ బాలికనుకు తోటి స్నేహితులే లైంగిక వేధింపులకు గురిచేసిన వైనం బయలపడింది. గతేడాది నవంబర్ లో తన స్నేహితుడితో కలిసి బాలిక మెదక్ వెళ్లింది. స్నేహితుడితో ఏకాంతంగా ఉన్న సమయంలో తోటి విద్యార్థులు వీడియోలు తీసారు. గత కొన్ని రోజులుగా ఆ వీడియో చూపిస్తూ కోరిక తీర్చాలని తోటి విద్యార్థుల బెదిరింపులకు గురిచేసారు. దాంతో బాలిక పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు నలుగురు మైనర్ యువకులను అదుపులోకి తీసుకున్నారు.

# నేత్రపర్వంగా యాగంటి ఉమామహేశ్వరుల కల్యాణం

- శివరాత్రి లింగోద్భవకాల పూజల్లో పాణ్యం, బనగానపల్లె ఎమ్మెల్యే దంపతుల పూజలు
- కళ్యాణోత్సవంలో పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి దంపతులు
- అలరించిన జబర్దస్త్ రేలా రేలా ప్రోగ్రామ్స్
- ఘనంగా నందికోల ఉత్సవం







**బనగానపల్లె** మహాశివరాత్రి ఉత్సవంలో భాగంగా ప్రముఖ శైవ క్షేత్రాల్లో ఒకటైన యాగంటి శ్రీఉమామహేశ్వర దేవస్థానంలో శుక్రవారం అర్ధరాత్రి లింగోద్భవకాల పూజల అనంతరం రెండవ రోజైన (తెల్లవారితే) శనివారం వేకువజామున నాలుగు గంటలకు,శ్రీ స్వామివారి కల్యాణోత్సవం అత్యంత రమణీయంగా, వైభవంగా నిర్వహించారు. అంతకు ముందు లింగోద్భవకాల ప్రత్యేక పూజల్లో బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఆయన సతీమణి శ్రీమతి కాటసాని జయమ్మ, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి దంపతులు గర్భాలయంలో స్వామివారికి ప్రత్యేకపూజలు, అభిషేకాలు చేసారు. అర్ధరాత్రి లింగోద్భవకాల పూజలు అనంతరం ఆలయ ఈవో చంద్రశేఖర్ రెడ్డి ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, ప్రత్యేక అధికారి పాండురంగారెడ్డిల పర్యవేక్షణలో ఆలయం దిగువన పెద్దకొనేరు సమీపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కళ్యాణవేదిక వద్ద శ్రీ ఉమామహేశ్వరస్వామి వార్ల ఉత్సవవిగ్రహాలను కొలువుదీర్చి వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ అంత్యంత వైభవంగా కళ్యాణం నిర్వహించారు . ఈ కళ్యాణోత్సవంలో పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆయన సతీమణి శ్రీమతి ఉమామహేశ్వరమ్మ, యువనేత కాటసాని శివ నరసింహారెడ్డి, అధ్యంతం కళ్యాణ వేదికపై ఉండి తిలకించారు. శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన రెలారే రెలా. జబర్దస్త్ సాంస్కృతిక కార్యకమాలు,కల్యాణోత్సవం , శనివారం సాయంత్రం జరిగిన నందికొల ఉత్సవ కార్యక్రమాలను తిలకించడానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరు అయ్యారు.

వచ్చిన భక్తులకు అలయసిబ్బంది, పాలకమండలి సభ్యులు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించారు. భక్తులకు అన్నదాన వితరణలో స్థానిక అన్నదానసత్రాలు నిరాటంకంగా నిరంతరం శ్రమించాయి. బనగానపల్లె సిఐ సుబ్బారావు ఆధ్వర్యంలో పోలీస్ లు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.ఆలయ పాలక మండలి చైర్మన్ తోట బుచ్చిరెడ్డి,ఆలయ కార్య నిర్వహణ అధికారి చంద్ర శేఖర్ రెడ్డి,బనగానపల్లె

# మైనర్ బాలికపై లైంగిక దాడి

**- ఫోక్సో కేసు నమోదు**

**మేడ్చల్** జగద్గిరిగుట్ట పోలిస్ స్టేషన్ పరిధిలో 13 యేండ్ల మైనర్ బాలిక పై పలుమార్లు అత్యాచారానికి సిద్దు అనే వ్యక్తి పాల్పడ్డాడు. బాలిక తల్లి భర్త నుంచి వేరుగా ఉంటోది. ఆమెకు ఉన్న ఆర్థిక ఇబ్బందులు ఆసరాగా చేసుకుని ఆమెను వ్యభిచార వృత్తి పై సిద్దు మళ్ళించాడు. దసరా పండుగ రోజు తల్లి దగ్గరికి వచ్చిన బాధితురాలు (13) ఇంటిలో ఒంటరిగా ఉండగా ఆమెపై సిద్దు అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఎవరికైనా చెబితే చంపేస్తా అని బెదిరించి అప్పటినుంచి పలుమార్లు బాలికపై అఘాయిత్యం కొనసాగించాడు. సిద్దు వేదింపులు తాళలేక బాలి తల్లికి చెప్పింది. పోలీసులు బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# అరబ్ కంట్రీలో హైదరాబాద్ అమ్మాయికి వరకట్న వేధింపులు

**హైదరాబాద్** కట్నం తేలేదంటూ సబా బేగమ్ ను భర్త ముక్తాదీర్ . చిత్ర హింసలు పెడుతున్నట్లు బాధతురాలి తల్లి ఆరోపించింది. తిడికూడా పెట్టకుండా ఓ గదిలో బంధించి రబ్బర్ మ్యాట్ తో చితకబాదాడు. గది నుండి బయటకు రాకుండా?.గదికి తాళం. కిటికీ కూడా తెరవకుండా తాళం వేసిన కసాయని ఆమె ఆరోపించింది. తల్లి తన కూతురునీ కాపాడాలంటూ విదేశాంగ మంత్రికి లేఖ రాసింది. అరబ్ కంట్రీ మక్కా లో ఉంటున్న తన కూతురిని భర్త చిత్రహింసలు పెడుతున్నాడంటూ లేఖ లో తల్లి పేర్కొంది. భర్త నుండి తన కూతురని ఎలాగైనా విడిపించాలని విన్నపం చేసింది. వివాహిత రాజేంద్రనగర్ ప్రాంతానికి చెందినది. కనీసం తన కూతురు తో మాట్లాడ నివ్వలేదని ఆరోపించింది. ఒళ్లు అంతా దెబ్బలు, క్త స్రావం మై రక్తం గడ్డలు కట్టిన స్థితిలో వివాహిత వున్నట్లు సమాచారం. .

# కస్టమర్ల నగదు కాజేసిన బ్యాంకు మేనేజర్లు

**హైదరాబాద్** ఇద్దరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్లు కుమ్మక్కు అయి , వినియోగదారులకి మంజూరు చేసిన సొమ్మని, వారికి తెలియకుండానే కాజేసిసారు. సుమారు రూ.2.88 కోట్ల కుంభకోణం జరిగినట్లు గుర్తించారు. ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.రామంతాపూర్ లోని ఎస్బిఐ బ్రాంచిలో భగీరథ గంగ మల్లయ్య మేనేజర్ గా గతేడాది జులై 27 నుంచి ఈ ఏడాది ఫిబ్రవరి వరకు పని చేశారు. ఇదే సమయంలో షేక్ సైదులు ఎస్బీఐకి సంబంధించిన సీసీజీ బ్రాంచిలో మేనేజర్ గా పని చేశాడు. వీరిద్దరు కలిసి 19 మంది వినియోగదారుల రుణాలను మింగేశారు. ఎవరైతే వ్యక్తిగత రుణాలు కావాలని బ్రాంచ్ కి వస్తారో ముందుగా వారి నుంచి కావాల్సిన అన్ని రకాల డాక్యుమెంట్లను తీసుకుంటారు. ఆ తర్వాత వారికి రుణం పొందే అర్హత లేదంటూ చెప్పేసి అదే డాక్యుమెంట్లతో రుణాలను తీసుకున్నారు. వీటిలో ప్రధానంగా ఫారం-16ను ఫోర్జరీ చేసి, తప్పుడు అకౌంట్ స్టేట్ మెంట్లను సృష్టించి ఈ దందా చేశారు. వినియోగదారుల పేరుతో మంజూరైన రుణం డబ్బులను షేక్ సైదులు, అతడి భార్య షేక్ సుష్మ, కుమారుడు షేక్ పీరయ్యలకు సంబంధించిన అకౌంట్లకు బదిలీ చేసేవాడు. ఈ విధంగా 19 మంది వినియోగదారులకు సంబంధించిన రూ.2.84,80,000 డబ్బును సుష్మ, పీరయ్య అకౌంట్లకు మళ్లించారు. ఇదంతా కూడా గంగ మల్లయ్య సహకారంతో షేక్ సైదులు దారి మళ్లించారు. వెలుగులోకి వచ్చిందిలా...: గంగ మల్లయ్య బదిలీ అనంతరం వీర వసంత రాయుడు మేనేజర్ వచ్చారు. గతంలో రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారు బ్రాంచ్ కి వచ్చి మేనేజర్ ని, కలిసి లోన్ గురించి ఆరా తీశారు. పరిశీలించి చూస్తే అప్పటికే రుణం తీసుకొని తిరిగి చెల్లించని స్థితిలో బ్యాంకు జాబితాలో కనిపించింది. దీంతో వినియోగదారులు షాక్కు గురయ్యారు. దీనిపై ముందుగా బ్యాంకు మేనేజర్ సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు విచారణ జరిపి రూ.2.88 కోట్లు దారి మళ్లాయనే విషయాన్ని గుర్తించారు. కేసును ఇటీవల ఉప్పల్ పోలీసులకు బదిలీ చేయడంతో దర్యాప్తు చేస్తున్నారు. షేక్ సైదులు, సుష్మ, పీరయ్య, మేనేజర్ గంగ మల్లయ్య అందరూ పరారీలో ఉన్నారు.

# శ్రీకాళహస్తిలో లింగోద్భవ దర్శనం

తిరుపతి జిల్లాలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం నందు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. మహాశివరాత్రి పర్వదినాన శుక్రవారం రాత్రి 12 గం"లకు లింగోద్భవమూర్తి అభిషేకానికి నిర్వహించారు. అభిషేక సమయాన వేలాదిమంది భక్తులు వేచివుండి దర్శించుకున్నారు. తిరుపతి జిల్లా కలెక్టర్ లక్ష్మిషా, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యులు మరియు శ్రీకాళహస్తి దేవస్థానం ఇఓ ఎస్.వి నాగేశ్వరరావు దంపతులు లింగోద్భవ మూర్తి సంకల్ప పూజ అభిషేకంలో పాల్గొన్నారు.

# మాతృభాషను మర్చిపోవద్దు

**- వెంకయ్య నాయుడు**

**కాకినాడ** కాకినాడలో అఖిల భారత తెలుగు సాహితీ సదస్సు ను మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ప్రారంభించారు. వెంకయ్య నాయుడు మాట్లాడుతూ కొందరు భాష చాలా ఎబ్బెట్టుగా,వెటకారంగా మాట్లాడుతున్నారు. ప్రభుత్వాలు దురదృవశాత్తు సాహిత్యాన్ని ప్రోత్సహించడం లేదు. ఓనమాలు మాత్రమే నేర్చుకొంటే తెలుగు ఆనవాళ్లు ఉండవు. ఉప రాష్ట్రపతి అయిన తర్వాత రెస్ట్ తీసుకునే అవకాశం వచ్చింది. 45 ఏళ్ళు విరామం లేకుండా రాజకీయాలు చేశాను. మాతృ భాష తల్లి లాంటిది. తెలుగు శతకాలు అలవాటు చేస్తే పిల్లలు బాగుపడతారు. తెలుగుబాష మరిచిపోతే మనకి ఉనికి ఉండదు... చివరికి న్యూస్ పేపర్లు.. తెలుగు న్యూస్ ఛానల్ కూడ ఉండవు. పిల్లలకు చిన్నప్పుడు నుండి తెలుగు పదాలు.. వేమన శతకాలు.. పెద్దబాలశిక్ష.. నేర్పించాలని అన్నారు.

# దస్తగిరి తండ్రిపై దాడి

**పులివెందుల** కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం లోని మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో అప్రూవల్ దస్తగిరి తండ్రి పై దాడి జరిగింది. పులివెందులలో ఆటో నడుపుకుంటూ షేక్ హాజీ వల్లి జీవన కొనసాగిస్తున్నాడు. ఇదే క్రమంలో నిన్న శివరాత్రి సందర్భంగా నామాల గుండు వద్దకు వెళ్లాడు. అక్కడ తన పై ముగ్గురు వ్యక్తులు దాడికి దిగారని బాధితుడు తెలిపాడు....

# ఇజ్రాయెల్‌తో యుద్ధంలో పాలస్తీనాలోని గాజాలో పరిస్థితి దయనీయం

- **ఆకలి కేకలతో అల్లాడుతున్న ప్రజలు**
- **సాయం అందించే క్రమంలో గాజాలో విషాదం**
- **పారాచూట్ తెరుచుకోకపోవడంతో ఆహారం ప్రజలపై పడి ఐదుగురు మృతి**

**న్యూ ఢిల్లీ :** ఇజ్రాయెల్‌తో యుద్ధంలో పాలస్తీనాలోని గాజా లో పరిస్థితి దయనీయంగా మారింది. అక్కడి ప్రజలు ఆకలి కేకలతో అల్లాడుతున్నారు. మానవతా సాయం కోసం ఎదురుచూస్తున్నారు. దీంతో అక్కడి ప్రజలను ఆదుకునేందుకు పలు దేశాలు మానవతా సాయం చేసేందుకు ముందుకొస్తున్నాయి. విమానాల ద్వారా ఆహారాన్ని గాజాలో ఎయిర్‌డ్రాప్ చేస్తున్నారు. సాయం అందించే క్రమంలో తాజాగా గాజాలో విషాదం చోటు చేసుకుంది.శుక్రవారం నాడు ఉత్తర గాజాలోని శరణార్థుల శిబిరం వద్దకు పారాచూట్ ద్వారా ఫుడ్ ప్యాకేజీని పంపించగా.. అది తెరుచుకోకపోగా ఆహారం కోసం వేచి చూస్తున్న ప్రజలపై పడింది. దీంతో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందగా.. సుమారు 10 మందికి పైగా గాయాలపాలయ్యారు. క్షతగాత్రులను అల్ షిఫా ఆస్పత్రికి తరలించినట్టు ఎమర్జెన్సీ రూమ్ హెడ్ నర్సు మహ్మద్ అల్-షేక్ వెల్లడించారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**వికారాబాద్** వికారాబాద్ జిల్లా పూడూరు మండలం సోమన్ గుర్తి గేటు సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ బీజాపూర్ హైవేపై కారు సిమెంట్ ట్యాంకర్ లారీ డీ కొట్టింది. ఘటనలో కారులో ప్రయాణిస్తున్న వ్యక్తి మృతి చెందాడు. కారు ఇంజన్ కారు నుండి విడిపోయి రోడ్డుపై పడిపోయింది. అతివేగమే ప్రమాదానికి కారణంగా భావిస్తున్నారు. కారులో ఉన్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు చికిత్స నిమిత్తం గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అతడు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు

## రూ.50వేలకు మించి నగదు తీసుకెళ్లకూడదు: ఈసీ

**అమరావతి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం త్వరలో ఎన్నికల షెడ్యూల్ రానున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా కీలక విషయాలు వెల్లడించారు. 'కోడ్ అమల్లోకి వస్తే పోటీలో ఉండే అభ్యర్థులు, ఏజెంట్లు, కార్యకర్తలు రూ. 50వేలకు మించి నగదు, రూ. 10వేల కంటే ఎక్కువ విలువైన వస్తువులను రవాణా చేయకూడదు. స్టార్ క్యాంపెయినర్లు రూ.లక్షకు మించి నగదు తీసుకెళ్లకూడదు. పరిమితికి మించితే నగదు, వాహనాలు సీజ్ చేస్తాం' అని వెల్లడించారు.

# రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌కు శంఖుస్థాపన చేసిన టీటీడీ చైర్మెన్, ఎమ్మెల్యే భూమన



**తిరుపతి :** తిరుపతి బస్టాండ్ ఎదురుగా ఓల్డ్ వెంకటేశ్వర థియేటర్ కు వెళ్లే రహదారి వైపు రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి పనుల నిర్మాణానికి శనివారం తిరుపతి ఎమ్మెల్యే, టీటీడి చైర్మెన్ భూమన కరుణాకర రెడ్డి ముఖ్య అతిథిగా, తిరుపతి ఎంపి డాక్టర్ మద్దిల గురుమూర్తి, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అదితి సింగ్, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి, ముద్రనారాయణ, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఎస్.కె.బాబు శంఖుస్థాపన చేసారు. ఈ సందర్భంగా తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి మాట్లాడుతూ రైల్వే గేట్ మూసివేసిన తర్వాత రైల్వే ట్రాక్ దాటుతూ చాలా మంది ప్రమాదాల బారిన పడుతున్నారని తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర రెడ్డి, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డిల సూచనల మేరకు ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జిని ఎంపీ నిధులు, తిరుపతి నగరపాలక సంస్థ నిధులతో నిర్మాణం చేయనున్నారని తెలియజేశారు. డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఈ రైల్వే గేటు మూసి వేసిన సమయంలో ఇక్కడ ధర్నాలు చేసిన సందర్భం ఉందని, రైల్వే కేసులు కూడా తమ నాయకులపై నమోదు అయిన విషయాన్ని గుర్తు చేసారు. గత దశాబ్ద కాలంగా స్థానికుల నుంచి వస్తున్న అభ్యర్థన మేరకు ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి నేడు శంఖుస్థాపన చేయడం సంతోషాదాయకం అన్నారు. నగర అభివృద్ధికి తాము చిత్తశుద్ధితో పని చేస్తున్నామని తెలియజేశారు. మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అదితి సింగ్ మాట్లాడుతూ ఇక్కడ నిర్మిస్తున్న రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జికి అంచనా మొత్తం 2 కోట్ల 17 లక్షలు కాగా, తిరుపతి ఎంపి నిధుల నుండి 75.8 లక్షలు కేటాయించగా, తిరుపతి నగరపాలక సంస్థ నిధుల నుండి 1 కోటి 41 లక్షలు కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తాళ్ళూరి రత్నప్రసాద్, ఇతర కార్పొరేటర్లు కోటూరు ఆంజనేయులు, మురళీకృష్ణ యాదవ్, కో ఆప్షన్ సభ్యులు ఖాదర్ భాష, మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, డిఈ మహేష్, రైల్వే అధికారులు గుంతకల్ డివిజన్ డి.ఆర్.ఎం వినీత్ సింగ్, ఏడి.ఆర్.ఎం సుధాకర్, వైసిపి నాయకులు తాళ్ళూరి ప్రసాద్, మద్దాలి శేఖర్, అమరనాధ రెడ్డి, రాపూరి ప్రసాద్, నల్లాని బాబు, అమోస్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# కమల్‌హాసన్ పార్టీ డీఎంకే కూటమిలో చేరిక

**- ఈ ఎన్నికల్లో పోటీ చేయడం లేదు**



**చెన్నై :** లోక్‌సభ ఎన్నికల వేళ ప్రముఖ నటుడు, రాజకీయ నాయకుడు కమల్ హాసన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. తమిళనాడులోని అధికార డీఎంకే సారథ్యంలోని కూటమిలో కమల్ పార్టీ 'మక్కల్ నీథి మయ్యం' శనివారంనాడు చేరింది. పొత్తులో భాగంగా 2025 రాజ్యసభ ఎన్నికల్లో ఎంఎన్ఎంకు ఒక సీటు కేటాయించనున్నారు. ఈ ఎన్నికల్లో పోటీ చేయడం లేదు డీఎంకేతో సమావేశానంతరం కమల్ హాసన్ మాట్లాడుతూ, తమ పార్టీ కానీ, తాను కానీ ఈ (లోక్‌సభ) ఎన్నికల్లో పోటీ చేయడం లేదని చెప్పారు. అయితే కూటమి పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. డీఎంకే కూటమితో చేరడం పదవుల కోసం కాదని, దేశం కోసమని చెప్పారు. పార్టీ ప్రధాన కార్యదర్శి అరుణాచలం మాట్లాడుతూ, ఎంఎన్ఎం పార్టీ ఈఎన్నికల్లో పోటీచేయడం లేదన్నారు. ప్రచారంలో పాల్గొంటామని చెప్పారు. కూటమిలో భాగంగా 2025లో రాజ్యసభలో ఎంఎన్ఎస్‌కు ఒక సీటు కేటాయింపు ఉంటుందని చెప్పారు.

# విశ్వహిందూ పరిషత్, సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ



**పరవాడ** పరవాడ మండలం శనివారం ముత్యాలమ్మపాలెం గ్రామంలో విశ్వహిందూ పరిషత్ కమిటి సభ్యులు ఆర్థిక సహకారంతో శివరాత్రి సందర్భంగా సముద్ర స్నానంకి వచ్చిన భక్తులకు మజ్జిగ వితరణ చేయడం జరిగింది అలాగే సమరసత సేవా ఫౌండేషన్ సభ్యులు సహకారం తో కూడా అక్కడకి వచ్చుటువంటి భక్తులు మజ్జిగ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ విశాఖ మహానగర ఉపా అధ్యక్షుడు అన్నెం బాబ్జి, సహ కార్యదర్శి కె శ్రీనివాసరావు, ఉక్కునగర ప్రఖండ పూ్వల వెంకటేశ్వరరావు, భారతీయ జనతా పార్టీ యువమోర్చా జిల్లా కార్యదర్శి మోస రామకృష్ణ, బిజెపి సర్పంచ్ బండారు రాజశేఖర్, బి యమ్ ఎస్ నాయకులు వాసుపల్లి సోమశేఖర, సి ఎచ్ సోమేశ్వరరావు, ఎస్ పరుశురాం, ముత్యాలు, సోమునాయుడు, సమరసత సేవా ఫౌండేషన్ ధర్మప్రచారక్ వెన్నల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సాగు నీరు అందించడంలో చొరవ చూపిన జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులకు సన్మానం చేసినరైతులు

**- దిగువ ప్రాంతాల వరకు సాగు నీరు అందించడంలో రైతు బాంధవుడు మన ముఖ్యమంత్రి:ఎంపీ**

**- రైతులకు సాగు నీరు అందించడంలో తిరుపతి కలెక్టర్ చొరవ హర్షణీయం: ఎంఎల్సి మేరుగ మురళి**



**తిరుపతి :** రైతులకు సాగు నీరు అందించడంలో తన కృషితో పాటు ప్రభుత్వ సహకారం, వ్యవసాయ సలహా మండలి సభ్యుల పట్టుదలతో, ప్రజా ప్రతినిధుల, అధికారుల అంకిత భావంతో సాధ్యమైందని తిరుపతి జిల్లా కలెక్టర్ డా .జి. లక్ష్మీ శ అన్నారు. శనివారం ఉదయం మల్లాం గ్రామంలో తమ గ్రామ రైతులకు సాగు నీరు అందించుటలో విశేష కృషి చేసిన జిల్లా కలెక్టర్ గారికి, ఎంపీ ఎం. గురుమూర్తి, ఎంఎల్సి మేరుగ మురళి, గూడూరు, సూల్లూరుపేట ఆర్డీఓ లకు మాల్లాం గ్రామ రైతులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ సలహా మండలి సభ్యులు సాగు నీరు అందక పైర్లు ఎండిపోతున్నాయి అని తెలిపిన మేరకు తాను తెలుగు గంగ నీటి విడుదలకు ఈ ఎన్ సి గారితో, ముఖ్యమంత్రి కార్యాలయం అధికారులతో సమన్వయం చేసి సాగు నీటి విడుదలయ్యేలా చర్యలు చేపట్టడం జరిగిందనీ, ఇందులో ప్రభుత్వం చొరవ, ప్రజా ప్రతినిధులు, అధికారుల అంకిత భావం, వ్యవసాయ సలహా మండలి సభ్యుల పట్టుదల వలన సాధ్యమైందని తెలిపారు. కలెక్టర్ గారు తాను కూడా రైతు కుటుంబం నుండి వచ్చానని, రైతు బాగుంటే దేశం బాగుంటుందని నమ్మిన ప్రభుత్వం నీరు విడుదల చేయడం హర్షణీయం అని తెలిపారు. ఎంపీ మాట్లాడుతూ సత్యవేడు, సూళ్లూరుపేట, గూడూరు నియోజక వర్గాల పరిధిలోని రైతులకు సాగు నీరు ఈ సారి అందకుంటే పంట నష్టం జరిగే పరిస్థితుల్లో తెలుగు గంగ అధికారులతో మాట్లాడినప్పుడు వర్షపాతం తక్కువ ఉన్నా కూడా రైతులు పంటలు వేశారని డెడ్ స్టోరేజ్ లెవెల్ లో ఉందని నీటి విడుదల సాధ్యం కాదని తెలిపిన నేపథ్యంలో కలెక్టర్ గారు ఎంతో బాగా చొరవ తీసుకున్నారని, తాను కూడా అధికారులతో మాట్లాడడం జరిగిందనీ, స్పందించిన ముఖ్యమంత్రి 0.2 టి ఎం సి ల నీటిని రెండు రోజులు విడుదల చేశారని, కింది వరకు రావాలి అంటే ఇంకా వారం రోజులు వదలాలని కోరినప్పుడు ప్రభుత్వం రైతులకు అండగా ఉండాలని ఒప్పుకుంది అని తెలిపారు. ఎంఎల్సి మాట్లాడుతూ రైతుల పట్ల జిల్లా కలెక్టర్ వారు చూపిన చొరవ, అధికారులు స్పందించిన తీరు అభినందనీయం అని తెలిపారు.సమావేశానికి ముందు కలెక్టర్, ప్రజా ప్రతినిధులు సుబ్రమణ్య స్వామిని దర్శించుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గూడూరు కిరణ్ కుమార్, సూళ్లూరుపేట చంద్రముని, గూడూరు వ్యవసాయ సలహా మండలి సభ్యులు శేషారెడ్డి, ఎంపిడిఓ, తహశీల్దారు తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బకు వృద్ధుడు మృతి



**తిరుపతి** వడదెబ్బకు వృద్ధుడు మృతి చెందిన ఘటన అలిపిరి సమీపంలోని దివ్యరామంలో జరిగింది. మృతుడు పిచ్చాటూరు కు చెందిన పి దేశిరెడ్డి (80)గా పోలీసులు గుర్తించారు. అలిపిరి ప్రాంతంలో భిక్షాటన చేస్తూ దివ్యరామం ప్రాంతంలో బస చేసాడు. బహిర్భూమి కోసం వెళ్లిన వృద్ధుడి చేతి కర్ర పట్టు తప్పడంతో నేలకొరిగి మృత్యువాత పడ్డాడు. దివ్యారామంలో వాకర్స్ గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుడి కొడుకు సతీష్ ఫిర్యాదు మేరకు అలిపిరి పోలీసులుకేసు నమోదు చేసారు.

## పురుషామృగ వాహనంపై శ్రీ సోమస్కందమూర్తి



**తిరుపతి** తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో తొమ్మిదో రోజైన శనివారం ఉదయం కామాక్షి సమేత శ్రీ సోమస్కందమూర్తి పురుషామృగ వాహనంపై అనుగ్రహించారు. భజనమండళ్ల కోలాటాలు, భజనలు, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో వాహనసేవ కోలాహలంగా జరిగింది. విశేషంగా భక్తులు వాహన సేవకు విచ్చేసి కర్పూర హారతులు సమర్పించారు. కాగా అర్ధరాత్రి 12 నుండి ఉదయం 4 గంటల వరకు లింగోద్భవకాల అభిషేకం నిర్వహించారు. ఉదయం సుప్రభాతం అనంతరం అభిషేకం చేశారు. ఉదయం 7.30 గంటల నుండి భక్తులకు సర్వదర్శనం ప్రారంభమైంది. ఉదయం 10 గంటల నుండి స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సోమస్కందమూర్తి, శ్రీ కామాక్షి అమ్మవారికి పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, గంధం, పన్నీరు, విభూదితో స్నపనం నిర్వహించారు.

## ఏపి లో 6 లోక్‌సభ స్థానాల్లో

# పోటీ చేయనున్న బీజేపీ ?

**న్యూఢిల్లీ :** ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ జనసేన పార్టీల మధ్య పొత్తు కుదిరిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ పొత్తులో బీజేపీ కూడా కలవబోతున్నట్లు సమాచారం. కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో చంద్రబాబు, పవన్ కల్యాణ్ శనివారం చర్చలు జరిపారు. టీడీపీ జనసేన బీజేపీ పొత్తుపై ఒకట్రెండు రోజుల్లో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.అయితే పొత్తులో భాగంగా బీజేపీ 6 లోక్‌సభ స్థానాల్లో పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది. జనసేన 2 స్థానాల్లో బరిలో దిగనున్నట్లు సమాచారం. ఇక మిగిలిన 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో తెలుగు దేశం పోటీ చేయనుంది. ఇక 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో జనసేన 24 నియోజకవర్గాల్లో పోటీ చేస్తుందని ఇప్పటికే పవన్ కల్యాన్, చంద్రబాబు కలిసి ప్రకటించారు. తాజాగా బీజేపీతో పొత్తు కుదిరితే ఆ పార్టీ ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ చేసే అవకాశం ఉంది. మిగిలిన 145 స్థానాల్లో టీడీపీనే బరిలో దిగనుంది. అయితే బీజేపీ వైజాగ్, విజయవాడ, అరకు, రాజంపేట్, రాజమండ్రి, తిరుపతి స్థానాలపై దృష్టి పెట్టింది. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో 370 సీట్లు కైవసం చేసుకునే దిశగా బీజేపీ అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆయా రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలతో పొత్తులు కుదుర్చుకుంటోంది బీజేపీ.అమిత్ షాతో సుమారు 50 నిమిషాల పాటు ఏపీ రాజకీయాలపై చంద్రబాబు, పవన్ చర్చించారు. ఈ చర్చల సందర్భంగా ఎన్డీఏలోకి టీడీపీని బీజేపీ ఆహ్వానించినట్లు సమాచారం. త్వరలో జరగబోయే ఎన్డీఏ భేటీకి టీడీపీ హాజరయ్యే అవకాశం ఉంది. ఏపీ అభివృద్ధి కోసం కేంద్రం సహకారం అవసరమని టీడీపీ భావిస్తోంది. ఏపీ, దేశ ప్రయోజనాల కోసం కలిసి పని చేయాలని నిర్ణయించినట్లు సమాచారం.

# ఆస్ట్రేలియాలో మృతి చెందిన బెజవాడ డాక్టర్

**విజయవాడ :** కృష్ణా జిల్లాకు చెందిన ఓ యువ వైద్యురాలు ఆస్ట్రేలియాలో ప్రమాదవశాత్తు మృతి చెందడం తీవ్ర విషాదం నింపింది. ఉంగుటూరుకు చెందిన వైద్యురాలు వేమూరు ఉజ్వల (23) ఆస్ట్రేలియా గోల్డ్ కోస్ట్ లోని బాండ్ విశ్వ విద్యాలయంలో ఎంబీబీఎస్ పూర్తి చేశారు. ప్రస్తుతం ఆమె రాయల్ బ్రిస్బేన్ ఉమెన్స్ ఆస్పత్రిలో పని చేస్తున్నారు. ఈ నెల 2న స్నేహితులతో కలిసి సరదాగా ట్రెక్కింగ్ వెళ్లిన ఆమె ప్రమాదవశాత్తు కాలు జారి లోయలో పడి ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని స్నేహితులు తల్లిదండ్రులకు చేరవేశారు. దీంతో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర శోక సంద్రంలో మునిగిపోయారు. ఉజ్వల తనకు ఇష్టమైన విభాగంలో పీజీ చేసి ఉన్నత స్థానానికి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నారని.. ఇంతలోనే ఇలా మృత్యువు కబళించిందని ఆవేదన వ్యక్తం చేశారు.గన్నవరంలోని స్వగ్రామానికి వైద్యురాలు ఉజ్వల మృతదేహం శనివారం చేరుకుంది. ఈ క్రమంలో ఆమె పార్థివ దేహాన్ని చూసిన కుటుంబ సభ్యులు భోరున విలపించారు. ఉంగుటూరు మండలం ఎలుకపాడులో అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

# జగద్గిరి గుట్టలో దారుణం

**హైదరాబాద్ :** మేడ్చల్ జిల్లా జీడిమెట్ల జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. మహిళతో సహజీవనం చేస్తోన్న ఓ వ్యక్తి ఆమె కూతురిపై అత్యాచారానికి? పాల్పడ్డాడు. గతంలో భర్త నుంచి విడిపోయిన బాధిత బాలిక తల్లి చంద్రశేఖర్ అలియాస్ సిద్ధుతో కలిసి సహజీవనం చేస్తోంది. ఆమెకు ముగ్గురు పిల్లలున్నారు. వీరు తండ్రి వద్ద ఉండగా.. దసరా పండుగకు బాలిక తల్లి ఇంటికి వచ్చింది. ఈ క్రమంలో ఇంట్లో ఒంటరిగా బాలికపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఎవరికైనా చెబితే చంపేస్తానంటూ పలుమార్లు అత్యాచారం చేశాడు. అప్పటి నుంచి వేధింపులు కొనసాగుతుండగా చివరకు తాళలేక బాలిక తల్లికి చెప్పింది. ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయగా పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బీఆర్‌ఎస్‌కు మరో షాక్

**వరంగల్ :** ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగులుతుందా అంటే అవుననే సంకేతాలు వస్తున్నాయి. బీఆర్ఎస్ మహబూబాబాద్ మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం నాయక్ పార్టీకి గుడ్ బాయ్ చెప్పడానికి సిద్ధమవుతున్నారు. రెండు రోజులుగా ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనలో ఉన్న కేంద్ర మంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి హనుమకొండలోని ప్రొఫెసర్ సీతారాం నాయక్ ఇంటికి వెళ్లడం రాజకీయ చర్చకు దారితీస్తుంది. సీతారాం నాయక్ పార్టీ మారడానికి సిద్ధం కావడంతో బిజెపిలోకి ఆహ్వానించడానికి కిషన్ రెడ్డి ఆయన ఇంటికి వెళ్లినట్టు తెలుస్తుంది. కొద్దిసేపు సీతారాం నాయక్ తో కిషన్ రెడ్డి భేటీ అయి.. అనంతరం ఇద్దరు కలిసి మీడియా ముందుకు వచ్చారు. ములుగు జిల్లాలో ట్రైబల్ యూనివర్సిటీ తాత్కాలిక భవనం ప్రారంభించడం సంతోషంగా ఉందని కిషన్ రెడ్డి అన్నారు. 2024- 25 అడ్మిషన్ల కోసం నోటిఫికేషన్ జారీ చేశామని తెలిపారు ప్రొఫెసర్ సీతారాం నాయక్. బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతూ గిరిజన రిజర్వేషన్ల కోసం పోరాటం చేశారని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. స్థానిక ఎంపీగా ఉన్నప్పుడు గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుపై పలుమార్లు కేంద్రానికి విజ్ఞప్తి చేశారని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. గిరిజనుల జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ రావాల్సి ఉంది కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం రిజర్వేషన్ చేయకుండా గిరిజనులకు అన్యాయం చేసిందని కిషన్ రెడ్డి అన్నారు.2014 నుండి గిరిజనుల రిజర్వేషన్లు పట్టించుకోకుండా మొన్నటి ఎన్నికల ముందు రిజర్వేషన్ జీవోను బీఆర్ఎస్ తీసుకొచ్చిందని కిషన్ రెడ్డి అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గిరిజన విశ్వవిద్యాలయానికి భూమి ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుపై ఆలస్యం చేస్తుందని అన్నారు. కేసీఆర్ కేంద్రాన్ని తప్పుట్టారని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అయినా గిరిజన యూనివర్సిటీ కావాల్సిన వెంటనే చేయాలని కిషన్ రెడ్డి కోరారు. సీతారాం నాయక్ పార్టీలోకి ఎప్పుడు వస్తున్నారని కిషన్ రెడ్డిని అడగగా ఆ విషయం ఆయన్నే అడగాలని ఆయన సమాధానం చెప్పారు. రెండు సార్లు మూడుసార్లు ముఖ్యమంత్రి కావచ్చు గాని ఒక ప్రొఫెసర్ కు రెండోసారి ఎంపీగా అవకాశం ఇవ్వక పోవడం ఏమిటని సీతారాం నాయక్ అన్నారు. తాను చాలా అసంతృప్తిలో ఉన్నానని పార్టీ పైన గానీ నాయకత్వం పైన నిందలు వేయబోనని సీతారాం నాయక్ అన్నారు. తనకు ఆశయాలు ఉన్నాయని ఏ పార్టీలోనైతే గౌరవం దక్కదో.. అక్కడ ఉండలేనని అన్నారు. గౌరవం దక్కే పార్టీలోకి వెళ్తానని ప్రొఫెసర్ సీతారాం నాయక్ స్పష్టం చేశారు. కిషన్ రెడ్డి తనను పార్టీలోకి రావాలని ఆహ్వానించారని అన్నారు. అయితే, ఇది తాను ఒకడితే తీసుకునే నిర్ణయం కాదని.. భవిష్యత్తులో తన నిర్ణయాన్ని ప్రకటిస్తానని సీతారాం నాయక్ చెప్పారు.

# ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి



**అల్లూరి** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు లోయ మండలం నందివలస వద్ద రాత్రి పదిన్నర గంటల సమయంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.ఈ ఘటనలో నలుగు రు మృతిచెందగా,మరో ఐదు గురు అరకులోయ ప్రాంతీయ ఆసుప త్రిలో చికిత్స పొందుతున్నారు. మహా శివరాత్రి సందర్భంగా అరకులోయ-లో తేరు రహదారి లో గల నందివలస గ్రామంలో రాత్రి జాతర జరుగుతోం ది. ఆ జాతరకు వెళ్లి వస్తున్న రెండు బైక్లను అరకులో య నుంచి వెళుతున్న బైక్ దమ్మగుడి సమీపంలో ఢీకొంది.మూ డు బైక్లపై ఉన్న వారిలో నలుగురు మృతిచెందారు.వీరిలో ఐదేళ్ల బాలు డు ఉన్నాడు. బైక్లు ఢీకొనడంతో చుట్టుపక్కల ఉన్న ఐదుగురు గాయ పడ్డారు. వారిని అరకులోయ ఆస్పత్రికి తరలించారు.

## 14 నుంచి 'గ్లోబల్ స్పిరిచ్యువాలిటీ మహోత్సవ్'

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కేంద్ర పర్యాటక శాఖ, హార్ట్ ఫుల్ నెస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 14 నుంచి 'గ్లోబల్ స్పిరిచ్యువాలిటీ మహోత్సవ్' నిర్వహించనున్నట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. రంగారెడ్డి జిల్లా కన్హా శాంతివనంలో ఈ నెల 14 నుంచి 17 వరకూ ఈ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. భారతదేశం అంటేనే సంస్కృతి, ఆధ్యాత్మిక శక్తి అని భారత్ స్ఫూర్తితో యావత్ ప్రపంచం ప్రభావితమవుతోందని అన్నారు. ఇది 140 కోట్ల మంది భారతీయులకు గర్వకారణమని ఆనందం వ్యక్తం చేశారు. ఆధ్యాత్మిక మహోత్సవాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభిస్తారని 16న జరిగే కార్యక్రమానికి ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ హాజరవుతారని తెలిపారు. అలాగే, ముగింపు రోజున ప్రపంచ ప్రఖ్యాత గురువులతో సమాలోచనలు జరుగుతాయని పేర్కొన్నారు. భారతదేశం హిందూ, బౌద్ధ, జైన, సిక్కు మతాలకు పుట్టినిల్లని ఇవి ప్రపంచవ్యాప్తంగా విస్తరించడం ద్వారా శాంతిని బోధిస్తున్నాయని అన్నారు. కరోనా అనంతరం ప్రజల్లో ఆధ్యాత్మిక భావన పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ హార్ట్ ఫుల్ నెస్ గైడ్ కమలేష్ డి పటేల్, త్రిదండి చినజీయర్ స్వామి, రామకృష్ణ మఠం అధ్యక్షుడు స్వామి బోధమయానంద పాల్గొన్నారు.

## తెలంగాణ కాంగ్రెస్‌లో సీనియర్ల ప్రాధాన్యం తగ్గుతోందా.?

ఏదైనా హైకమాండ్ రేవంత్ రెడ్డికే చాన్స్ ఇచ్చింది. సీనియర్లకు తగిన గౌరవం ఇవ్వాలని హైకమాండ్ చెప్పి ఉంటుంది. ఆ ప్రకారం ప్రారంభంలో రేవంత్ అందర్నీ కలుపుకుంటూ పోయారు. సీనియర్లకు ప్రాధాన్యం ఇస్తూ వెళ్లారు. అందరూ సైలెంట్ అయిపోయి ఎవరి పని వారు చేసుకుంటున్నారు. కానీ ఇప్పుడు సీనియర్ల ప్రాధాన్యాన్ని తగ్గించేందుకు రేవంత్ రెడ్డి రాజకీయం ప్రారంభించారన్న అభిప్రాయం వినిపిస్తోంది.

### వైఎస్ రాజశేఖర్ రెడ్డి బాటలో వెళ్తున్నారా.?

వైఎస్ రాజశేఖర్ రెడ్డి మొదటి సారి సీఎం అయినప్పుడు ఆయనకు వ్యతిరేకంగా చాలా మంది సీనియర్లు ఉండేవారు. వారందర్నీ క్రమంగా తన దారిలోకి తెచ్చుకున్నారు. తన పదవికి ఎవరూ అడ్డు రాకుండా వారికి కావాల్సిన పదవులు ఇచ్చి తానే లీడర్‌ని అని అనిపించుకున్నారు. కొంత మంది సీనియర్లు ఫేడవుట్ అయిపోయారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా అదే ప్లాన్ లో ఉన్నట్లుగా కనిపిస్తోందని కాంగ్రెస్ సీనియర్లు అనుమానిస్తున్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పీసీసీ చీఫ్ గా ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ లో చేరారు. అప్పట్లో రేవంత్ జై ఉత్తమ్ కుమార్ అని నివాదాలు చేశారు. కానీ ఇప్పుడు అదే ఉత్తమ్ కుమార్ రెడ్డికి ప్రభుత్వంలో కనీస ప్రాధాన్యత దక్కుతుందన్న విషయంలో ఎలాంటి క్లారిటీ లేదు. కీలకమైన ఇరిగేషన్ శాఖ ఇచ్చినా ఉత్తమ్ పాత్ర నామ మాత్రంగా కనిపిస్తోది. ఇక కోమటిరెడ్డి వెంకటరెడ్డి వీలైనంత పొలైట్ గా ఉంటున్నారు. తన పనులు తాను చేసుకుని వెళ్లిపోయేందుకు ప్రాధాన్యమిస్తున్నారు. హోం, మున్సిపల్ సహా కీలక శాఖలు ఇంకా రేవంత్ దగ్గరే ఉన్నాయి. ఇంకా మంత్రి వర్గంలో ఆరు ఖాళీలు కూడా ఉన్నాయి.

### లోక్‌సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు వస్తే రేవంత్‌కు ఎదురు ఉండదు

లోక్‌సభ ఎన్నికల్లో కనీసం 14 సీట్లను గెలిపిస్తానని హైకమాండ్ రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. అందుకే అభ్యర్థుల విషయంలో చేరికల విషయంలో ఫ్రీ హ్యాండ్ ఇచ్చారన్న అభిప్రాయం వినిపిస్తోంది. మహబూబ్ నగర్ సీటుకు వంశీచంద్ రెడ్డిని అభ్యర్థిగా ముందుగానే ప్రకటించారు. వంశీ చంద్ రెడ్డి కాంగ్రెస్ హైకమాండ్ పెద్దలకు సన్నిహితుడు. కీలక బాధ్యతలు నిర్వర్తిస్తూ ఉంటారు. అయితే ఇతర చోట్లకు వలస వచ్చిన నేతల్ని ఖరారు చేస్తున్నారని చెబుతున్నారు. అయితే గెలుపోటముల్లో రేవంత్ రెడ్డిదే ప్రధాన్ బాధ్యత. ఒక వేళ ఎక్కువ స్థానాలు గెలిస్తే రేవంత్ రెడ్డి మరంత బలపడతారు. సీనియర్ల ప్రాధాన్యం తగ్గుతుంది. ఎంపీ సీట్లను గెలిపించలేకపోతే మాత్రం సీనియర్లు మరింత బలం పుంజుకుంటారు.

## చైనాకు చెక్

ప్రధాని ఈ టన్నెల్‌ను ప్రారంభించారు. ప్రపంచంలోనే పొడవైన రెండు వరుసల టన్నెల్‌గా ఈ సేలా టన్నెల్ రికార్డుల్లో నిలిచింది. అంతే కాకుండా చైనా సరిహద్దుల్లోకి సైన్యాన్ని మెరుపు వేగంతో తరలించేందుకు ఈ సేలా టన్నెల్ ఉపయోగపడనుంది. ఈ టన్నెల్ అందుబాటులోకి రావడంతో తవాంగ్-దిరాంగ్ ప్రాంతాల మధ్య 12 కిలోమీటర్ల దూరం తగ్గనుంది. దీంతో 90 నిమిషాల ప్రయాణ సమయం ఆదా అవుతుందని అధికారులు వెల్లడించారు. ఈ సేలా టన్నెల్‌ను సముద్ర మట్టానికి 13 వేల అడుగుల ఎత్తులో పర్వత కొండల మధ్య నిర్మించారు. ఈశాన్య రాష్ట్రాల్లో వాతావరణ పరిస్థితుల కారణంగా ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి వెళ్లడానికి చాలా ఇబ్బంది ఉంటుంది. ఈ నేపథ్యంలోనే ఎలాంటి వాతావరణ పరిస్థితుల్లో అయినా బాలిపారా-చారిదౌర్-తవాంగ్ రహదారిలో ప్రయాణం ఆగిపోకుండా ఉండేందుకు ఈ సేలా టన్నెల్‌ను నిర్మించారు. ఈ 2 లేన్ల సేలా టన్నెల్‌ను బోర్డర్స్ రోడ్స్ ఆర్గనైజేషన్-బీఆర్ఓ నిర్మించింది. ఈ ప్రాజెక్టులో 2 సొరంగాలు ఉన్నాయి. టన్నెల్-1 సింగిల్ ట్యూబ్‌తో 1003 మీటర్ల పొడవు ఉంటుంది. ఇక టన్నెల్-2 రెండు సొరంగమార్గాలతో 1595 మీటర్ల పొడవు కలిగి ఉంది. ఈ రెండింటిని కలిపే రోడ్డు పొడవు 1200 మీటర్లు కాగా టన్నెల్-2 సొరంగమార్గాల్లో ఒకటి సాధారణ ట్రాఫిక్‌కు, మరొకటి ఎమర్జెన్సీ సర్వీసుల కోసం నిర్మించారు. పర్వతాల మధ్య సేలా అండర్‌పాస్‌కు 400 మీటర్ల దిగువన ఈ నిర్మాణాన్ని చేపట్టారు. ఈ టన్నెల్ వల్ల చలికాలంలో కూడా రాకపోకలకు ఎలాంటి అంతరాయం ఉండదని అధికారులు వెల్లడించారు. అంతే కాకుండా భారత్-చైనా సరిహద్దులో ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా సైన్యాన్ని, ఆయుధాలను, ఇతర సామాగ్రిని వేగంగా తరలించేందుకు ఉపయోగపడుతుందని తెలిపింది. ఈ సేలా టన్నెల్ సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు సామాజికంగా, ఆర్థికంగా ఎంతో ప్రయోజనం చేకూర్చుతుందని వెల్లడించింది. ఇక ఈ టన్నెల్ అన్ని రకాల సెక్యూరిటీ సామర్థ్యాన్ని కలిగి ఉంది. టన్నెల్‌కు వెంటిలేషన్, లైటింగ్, ఫైర్ సేఫ్టీ సహా అత్యంత అధునాతన సదుపాయాలను ఏర్పాటు చేశారు. ఈ సేలా టన్నెల్ ప్రాజెక్టుకు 2019 ఫిబ్రవరి 9 వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారు. ఈ టన్నెల్ నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.825 కోట్లు ఖర్చు చేసింది.

## బాంబు పేల్చినా బెహెన్ జీ

సీట్ల పంపకాలపై కూడా క్లారిటీ ఇస్తామని ప్రకటించారు. అయితే ఇంతలోనే బీఎస్పీ అధినేత్రి మాయావతి దిమ్మతిరిగిపోయే బాంబ్ పేల్చారు. అయితే లోక్ సభ ఎన్నికల విషయంలో బీఎస్పీపై వస్తున్న వార్తలపై ఆ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి ట్విట్టర్ వేదికగా స్పందించారు. దేశ వ్యాప్తంగా ఒంటరిగానే లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేస్తామని పేర్కొన్నారు. పూర్తి బలంతో సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉందని ఈ క్రమంలో కూటమి, థర్డ్ ఫ్రంట్ అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ విషయంపై తప్పుడు వార్తలు వైరల్ చేయవద్దని అలాంటి వార్తలను ప్రజలు నమ్మొద్దని మాయావతి సూచించారు. ప్రత్యేకంగా యూపీలో ఒంటరిగా పోటీ చేస్తుండటంతో ప్రత్యర్థి పార్టీలు తెగ ఆందోళన చెందుతున్నాయన్నారు. బహుజన వర్గాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకునే ఒంటరిగా వెళ్లేందుకు నిర్ణయించుకున్నామని మాయావతి ట్విట్టర్ వేదికగా కుండబద్ధలు కొట్టారు. అయితే మాయావతి చేసిన ట్వీట్లలో ఎక్కడా తెలంగాణ పొత్తు ప్రస్తావన రాకపోవటం గమనార్హం. కేవలం థర్డ్ ఫ్రంట్ గురించి, యూపీలో ఒంటరి పోరాటం గురించి మాత్రమే ఆమె ప్రస్తావించారు. కాగా బహుజన వర్గాల ప్రయోజనాల దృష్ట్యా ఒంటరిగా పోటీ చేయాలనుకుంటున్న బీఎస్పీ మరి తెలంగాణలో ఎలా ముందుకు వెళ్తుందన్నది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. కేసీఆర్ భేటీ తర్వాత మాయావతితో ఆర్ఎస్పీ మాట్లాడారని ఆమె అనుమతితోనే పొత్తుకు నిర్ణయించామని ప్రకటించారు. మాయావతితో తాను కూడా మాట్లాడతానని కేసీఆర్ ప్రకటించారు కూడా. ఇక ఇంతలోనే మాయావతి చేసిన ట్వీట్ ఒక్కసారిగా అందరినీ షాకయ్యేలా చేసింది. మరోవైపు బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తుపై పలు అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

## సైకిలెక్కిన కమలం

టీడీపీలను ఎన్డీఏలోకి ఆహ్వానిస్తూ ట్వీట్ చేశారు ఎన్డీఏ కుటుంబంలోకి చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్‌లను ఆహ్వానిస్తున్నాం. ప్రధాని మోదీ నాయకత్వంలో బీజేపీ, టీడీపీ, జనసేన కలిసి దేశ, రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నాయని జేపీ నడ్డా ట్వీట్ చేశారు. అలాగే సీట్ల కేటాయింపులపైనా త్వరలో తెలియజేస్తామని చెప్పారు. జేపీ నడ్డా ట్వీట్‌తో అధికారికంగా అన్ని పార్టీలు పొత్తును ప్రకటించేశాయి. సీట్ల లెక్కలపైనా ఓ క్లారిటీ రాగా ఇంకా ఆ వివరాలు వెల్లడించలేదు. మరోవైపు శనివారం ఉదయం కేంద్రమంత్రి అమిత్ షాతో భేటీ తర్వాత చంద్రబాబు నాయుడు ఢిల్లీ నుంచే పార్టీ ముఖ్య నేతలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలోనే బీజేపీతో పొత్తుపై నేతలకు క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రానికి కేంద్రం నుంచి సహకారం అవసరమన్న చంద్రబాబు రాష్ట్ర ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకునే పొత్తు పెట్టుకున్నట్లు వివరించారు. సీట్ల సర్దుబాటు మీద క్లారిటీ వచ్చిందన్న చంద్రబాబు పొత్తులో భాగంగా సీట్లు రాని నేతలు అసంతృప్తికి గురికావద్దని సూచించారు. మరో మీటింగ్ తర్వాత ఏయే స్థానాల్లో ఎవరు పోటీచేస్తారనే దానిపై స్పష్టత వస్తుందని చెప్పారు. మరోవైపు ఆరేళ్ల తర్వాత టీడీపీ తిరిగి ఎన్డీఏ కూటమిలోకి చేరిన నేపథ్యంలో ప్రధాని మోదీని ఏపీకి తీసుకురావాలని చంద్రబాబు భావిస్తున్నట్లు తెలిసింది. మార్చి 17న చిలకూరిపేటలో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు ఉమ్మడి బహిరంగసభ నిర్వహించనున్నట్లు తెలిసింది. ఈ విషయాన్ని అధినేత చంద్రబాబు స్వయంగా పార్టీ నేతలకు తెలియజేశారు. ఈ సభలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొంటారని, ఏర్పాట్లు చేయాల్సిందిగా స్థానిక నేతలకు చంద్రబాబు సూచించినట్లు తెలిసింది. షెడ్యూల్ కారణంగా కుదరకపోతే మార్చి 18న సభను నిర్వహించేందుకు టీడీపీ శ్రేణులు రెడీ అవుతున్నాయి. చంద్రబాబు ఆదేశాలతో గుంటూరు జిల్లా టీడీపీ నేతలు రంగంలోకి దిగారు. బొప్పూడి శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి గుడి సమీపంలో బహిరంగ సభకు స్థలాన్ని పరిశీలించారు. ఈ సభలోనే ఉమ్మడి మ్యానిఫెస్టోను ప్రకటిస్తారని తెలుస్తోంది. ప్రధాని మోదీ సైతం వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో సభను విజయవంతం చేయాలని టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు భావిస్తున్నాయి.

## అభివృద్ధి అడ్డుకుంటే నగర బహిష్కరణ

మీదుగా హయత్ నగర్, విజయవాడ వైపు వెళ్లే వాహనదారులకు ఉపయోగపడనుంది. అలాగే, నల్గొండ, వరంగల్ ప్రాంతాలకు కూడా మెరుగైన రవాణా సదుపాయం కలుగుతుంది. ఇదే కూడలిలో ప్రస్తుతం 2 లూప్స్ నిర్మాణంలో ఉండగా పై వంతెన అందుబాటులోకి వచ్చింది. ఫ్లైఓవర్ మొత్తం పొడవు 1786.60 మీటర్లు కాగా వయాడక్ట్ భాగం పొడవు 1305.60 మీటర్లు, ర్యాంపుల పొడవు 481 మీటర్లుగా ఉంది.

### సిగ్నల్ ఫ్రీగా కూడలి

ఈ వంతెన ప్రారంభంతో బైరామల్ గూడ కూడలి సిగ్నల్ ఫ్రీగా మారింది. శంషాబాద్ విమానాశ్రయం, ఓవైసీ ఆస్పత్రి వైపు నుంచి నాగార్జునసాగర్, విజయవాడ వైపు వెళ్లే వాహనాలకు ఈ పై వంతెన ఉపయోగపడుతుంది. జంక్షన్ లో ఈ వంతెన 'వై' ఆకారంలో విడిపోతుంది. వంతెనకు ఎడమవైపు వెళ్తే చింతలకుంట చెక్ పోస్ట్, కుడి వైపు వెళ్తే బీఎన్ రెడ్డినగర్ రోడ్డుకు కలుస్తాయి.

### అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

హైదరాబాద్ నగర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. మూసీ నది మురికి కూపంగా మారడంతో జనం అనారోగ్యాల బారిన పడుతున్నారు. నగరంలో మూసీ కాలుష్యం నల్గొండ జిల్లాలోని 50 వేల ఎకరాలను కలుషితం చేస్తోంది. మూసీ అభివృద్ధికి టెండర్లు పిలిచాం. రూ.50 వేల కోట్లతో మూసీని ఆధునీకరిస్తాం. మాస్టర్ ప్లాన్ అందగానే ప్రజాభిప్రాయ సేకరణ చేస్తాం. వైబ్రంట్ తెలంగాణ 2050కి ప్రణాళికలు తయారు చేస్తున్నాం. కాంగ్రెస్ హయాంలోనే ఔటర్ రింగ్ రోడ్డు, విమానాశ్రయం వచ్చాయి. వాటితో ఎన్నో కంపెనీలు రావడంతో తెలంగాణకు మంచి గుర్తింపు వచ్చింది. ఓఆర్ఆర్ లోపల ఉన్న అన్ని మున్సిపాలిటీలను హెచ్ఎండీఏ పరిధిలోకి తెస్తాం. భవిష్యత్తులో నిర్మించే రీజనల్ రింగ్ రోడ్డుతో (ఆర్ఆర్ఆర్) తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుంది. రాబోయే వందేళ్లు గొప్ప నగరంగా ఉండేలా భాగ్య నగరాన్ని తీర్చిదిద్దుతామని రేవంత్ స్పష్టం చేశారు.

### వారికి నగర బహిష్కరణే

పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నగరాన్ని అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 'కొడంగల్ లో చేదు అనుభవం ఎదురైనా మల్కాజిగిరిలో ఎంపీగా పోటీ చేశాను. ఎల్బీనగర్ నియోజకవర్గం నాకు 30 వేల మెజార్టీ ఇచ్చి ప్రజా గొంతుకను ఇచ్చింది. ఇక్కడకు ఎప్పుడు వచ్చినా నా గుండె వేగం పెరుగుతుంది. మెట్రో రైలును విస్తరిస్తూ ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకూ తీసుకెళ్తాం. ఎల్బీ నగర్ నుంచి శంషాబాద్ వరకూ మెట్రో రాబోతోంది. ఉప్పల్, నాగోల్, ఎల్బీ నగర్, హయత్ నగర్, ఓవైసీ హాస్పిటల్, చాంద్రాయణగుట్ట, మైలార్ దేవర్ పల్లి మీదుగా మెట్రో రైలు నిర్మించాల్సిన బాధ్యత మాపై ఉంది. హైదరాబాద్ లో మెట్రో విస్తరణ అడ్డుకోవాలని చూసేవారిని ఈ వేదికగా హెచ్చరిస్తున్నా. హైదరాబాద్ నగర అభివృద్ధికి మీరు అడ్డుపడొద్దు. అభివృద్ధి పనులను అడ్డుకోవాలని చూస్తున్న వారికి నగర బహిష్కరణ తప్పదు.' అంటూ వ్యాఖ్యానించారు.

## ప్రజాస్వామ్యంతో పెట్టుకుంటే అంతే

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) అతిపెద్ద ప్రజాస్వామ్యం మనది. పాలకులను ఎన్నుకునేది ప్రజలే. వారు ఎవరికి అధికాం ఇస్తే వాళ్లే కింగ్ అవుతారు. వాళ్లను తక్కువగా అంచనా వేస్తే పాతాళానికి తొక్కేస్తారు. చరిత్రలో అలాంటి ఘటనలు ఎన్నో ఉన్నాయి. తాజాగా తెలంగాణలో పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ తమకు తిరుగులేదని భావించింది. తాము రాజులం ప్రజలు బానిసలు అన్నట్లుగా వ్యవహరించింది. దీంతో 2023 ఎన్నికల్లో ప్రజల దెబ్బకు గద్దె దిగింది. ఇప్పుడు గడ్డు పరిస్థితి ఎదుర్కొంటోంది. ప్రజలతో ఆటలాడుకుంటే ఎలా ఉంటుందో బీఆర్ఎస్‌కు రుచి చూపించారు తెలంగాణ ఓటర్లు.

### ఓ వెలుగు వెలిగి..

తెలంగాణ ఉద్యమ సమయంలో బీఆర్ఎస్(టీఆర్ఎస్)కు ప్రజల్లో మంచి క్రేజ్ ఉండేది. నాడు ఉద్యమ సారథిగా కేసీఆర్ ఎవరిని నిలబెట్టినా ప్రజలు గెలిపించేవాళ్లు. కేవలం కారు గుర్తును చూసి ఓటు వేసేవారు. ఇక తెలంగాణ వచ్చిన తర్వాత రెండు పర్యాయాలు అధికారం కట్టబెట్టారు. పదేళ్ల పాలించిన గులాబీ నేతల్లో అహంకారం తలకెక్కింది. ప్రజలు చెప్పినట్లు తాము వినడం కాదు ప్రజలే తాము చెప్పినట్లు వినాలి అన్నట్లు వ్యవహరించారు. తాము ప్రభువులం ప్రజలు బానిసలు అన్నట్లు పాలన సాగించారు. దీంతో మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటతో ఆ అహంకారాన్ని నేలకు దించారు.

### ఇప్పుడు అభ్యర్థులు కరువు..

ఇక బండ్లు ఓడలవుతాయి ఓడలు బండ్లు అవుతాయి అనే సామెత బీఆర్ఎస్ విషయంలో నిజమైంది. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రాంతీయ పార్టీని బలపర్చిన తెలంగాణ ప్రజలు తెలంగాణ వచ్చిన తర్వాత కూడా ఆదరించి అధికారంలోకి తెచ్చారు. కానీ పదేళ్ల పాలన తర్వాత పార్టీనేతల అహంకారం చూసి ఓటుహక్కుతో తీసి బండకేసి కొట్టారు. ఇప్పుడు పార్లమెంటు ఎన్నికలు రాబోతున్నాయి.

ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్‌కు అభ్యర్థులు దొరకడం లేదు. ఇప్పటికే పెద్దపల్లి, నాగర్‌కర్నూల్, జహీరాబాద్ సిట్టింగ్ ఎంపీలు పార్టీని వీడారు. చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి పోటీకి నిరాకరించారు. మహబూబ్‌నగర ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి కూడా పోటీకి విముఖత చూపుతున్నారు. అయినా అక్కడ అభ్యర్థి లేకపోవడంతో బతిమిలాడి మరీ టికెట్ ఇచ్చారు.

### ఎన్నడూ లేని గడ్డు పరిస్థితి..

బీఆర్ఎస్ ఇప్పుడు గతంలో ఎన్నడూ లేని గడ్డు పరిస్థితి ఎదుర్కొంటోంది. లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులను వెతుక్కుంటోంది.

బతిమాలుతోంది. అయినా ఎవరూ ముందుకు రావడం లేదు. చేవెళ్ల నుంచి ఖమ్మం వరకు, ఆదిలాబాద్ నుంచి నల్లగొండ వరకూ ఆ పార్టీ తరఫున పోటీచేసే నాయకులే కరువయ్యారు. దీంతో విధిలేక బీఎస్పీతో పొత్తు పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆ పార్టీకి రెండు మూడు టికెట్లు ఇవ్వాలని గులాబీ బాస్ భావిస్తున్నారు. రాజకీయాలు ఎప్పుడు ఎలా ఉంటాయో చెప్పడం జాలా కష్టం. అధికారంలో ఉన్నామని అహంకారంతో విర్రవీగితే పాతాళానికి తొక్కేస్తారు. చరిత్రలో అనేక ఉదాహరణలు ఉన్నాయి. తాజాగా ఆ జాబితాలో బీఆర్ఎస్ కూడా చేరింది. అయితే కొన్ని పార్టీలు ఉనికిలో లేకుండా పోయాయి. అలాంటి పరిస్థితి బీఆర్ఎస్‌కు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత పార్టీ పెద్దలపై ఉంది.

## మా ప్రభుత్వాన్ని పడగొడతారా.?

అధికారంలోకి రాగానే రాష్ట్రంలో సమస్యలను వేగంగా పరిష్కరించి అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నామని చెప్పారు.

అల్లాటప్పాగా అధికారంలోకి రాలేదు..రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 'ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతదని కొందరు అంటున్నారు. మేం అల్లాటప్పాగా అధికారంలోకి రాలేదు. మా ప్రభుత్వాన్ని కూల్చేంత మొనగాడు ఎవడైనా ఉన్నాడా ? ఒకవేళ ఎవరైనా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలని చూస్తే ఫామ్ హౌస్ గోడలే కాదు, ఇటుకలు కూడా మిగలవు అని గుర్తుంచుకోవాలి. రైతు బిడ్డ ముఖ్యమంత్రిగా ఉంటే మీ కళ్లు మండుతున్నాయా?.

### ఆడబిడ్డలకు 43శాతం ఉద్యోగాలు

ఆడబిడ్డలకు ఉద్యోగాలు ఇస్తలేరని ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతుంది. మేం భర్తీ చేసిన 30వేల ఉద్యోగాల్లో 43శాతం ఆడబిడ్డలకు ఉద్యోగాలు ఇచ్చాం. పేర్లతో సహా లెక్కలు చెప్పేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. చేతనైతే కేసీఆర్ ను అసెంబ్లీకి పంపిస్తే లెక్కలు చెబుతాం. ధర్నా చౌక్ వద్దన్న వాళ్లు నేడు సిగ్గులేకుండా వెళ్లి ధర్నా చౌక్ లో ధర్నా చేస్తుండ్రు. తెలంగాణ కేబినెట్‌లో ఒక్క మహిళకు కూడా అవకాశం ఇవ్వకపోతే కేసీఆర్‌ను అడగని వాళ్లు కూడా ఇప్పుడు మహిళల గురించి మాట్లాడుతున్నారు. లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిపోయింది హరీష్ రావు మేడిగడ్డకు రమ్మంటే వస్తలేడు. అసెంబ్లీలో మైక్ ఇస్తే మాట్లాడడు. పదేళ్లలో జవహర్ నగర్ డంపింగ్ యార్డు సమస్యను కూడా తీర్చలేకపోయారు. మేడ్చల్ ప్రాంతానికి ఐటీ పరిశ్రమలు రావాలి, భూముల విలువ పెరగాలి. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటానని' రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

### ప్రాంతీయ పార్టీలతో పొత్తు ఎందుకు మోదీ.?

లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 400 సీట్లు వస్తాయంటున్న ప్రధాని మోదీ రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలతో పొత్తులు ఎందుకు పెట్టుకుంటున్నారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మోదీ పాలనకు ఇక కాలం చెల్లింది. దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుందన్నారు. ఎన్డీయేను అతుకుల బొంత అని ఎద్దేవా చేశారు.

ఈ ప్రాంతానికి ఎన్నడూ రాని ఈటెల రాజేందర్ ఏ ముఖం పెట్టుకుని ప్రజలను ఓట్లు అడుగుతారు? అని రేవంత్ ప్రశ్నించారు. హుజూరాబాద్ ప్రజలు ఈటలను ఓడిస్తే, మల్కాజిగిరికి వచ్చి గెలుస్తా అని ఎలా అనుకుంటున్నాడో అన్నారు. మేడ్చల్ కు మెట్రో రావాలన్నా, ఐటీ పరిశ్రమలు రావాలన్నా మల్కాజిగిరి పార్లమెంటులో కాంగ్రెస్ గెలవాలని పిలుపునిచ్చారు.

## 12న తెలంగాణ కేబినెట్ భేటీ

రూ. 2,500 చొప్పున మహిళలకు ఆర్థిక సాయం అందించడంపైనే కేబినెట్ చర్చించి ఆమోదం పొందనున్నది. వీటికి తోడు విధానపరమైన మరికొన్ని అంశాలు కూడా ఈ సమావేశంలో చర్చకు రానున్నాయి. త్వరలో లోక్‌సభ ఎన్నికల కోడ్ రానుండడంతో ఈ లోపే ఆరు గ్యారంటీల్లో పెండింగ్‌లో ఉన్నవాటికి మంత్రివర్గం ఆమోదం పొందడంతో పాటు ఆన్-గోయింగ్ స్కీములుగా ఉంచేందుకు ప్రారంభోత్సవాలు చేయాలని అనుకుంటున్నారు.

## యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఆహ్వానించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మర్యాద పూర్వకంగా కలసి అందజేశారు. అదేవిధంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను మినిస్టర్ క్వాటర్స్ లో పలువురు మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసి మంత్రులు కొండ సురేఖ,శ్రీధర్ బాబు,కోమటిరెడ్డి వెంకటరెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు,పొన్నం ప్రభాకర్,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లను కలసి యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలుకు ఆహ్వానించారు అందజేశారు. వీరితో పాటు యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం,యాదాద్రి మున్సిపల్ కౌన్సిలర్లు,ఆలయ ఈవో రామకృష్ణ రావు, ఆలయ ప్రధాన అర్చకుడు నల్లంధిగల్ నరసింహచార్యులు, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గిరి కొండపైన అత్యంత వైభవంగా ముగిసిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

- పుష్కరిణి వద్ద ఈ తెప్పోత్సవ కార్యక్రమం జరిపించబడనున్నది.
- ముఖ్యంగా సకాలంలో తగినంత వర్షాలు కురిసి పంటలు బాగా పండుతాయి.
- రధోత్సవం పై స్వామి అమ్మవార్ల దర్శనం





**శ్రీశైలం ( ప్రశ్న న్యూస్)** మహాశివరాత్రిని పురస్కరించుకుని నవాహ్నికదీక్షతో పదకొండురోజుల పాటు నిర్వహింపబడే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు తొమ్మిదవ రోజైన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిగాయి. తరువాత యాగశాల యందు శ్రీ చండీశ్వర స్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం లోక కల్యాణం కోసం జపాలు, పారాయణలు చేయబడ్డాయి. అనంతరం మండపారాధనలు, పంచావరణార్చనలు, శివపంచాక్షరి, నిత్యహవనాలు, రుద్రహోమం, చండీహోమం, కార్యక్రమాలు ఆగమ శాస్త్రం ప్రకారంగా, జరిపించబడ్డాయి. అదే విధముగా ప్రదోషకాల పూజలు, జపానుష్ఠానాలు, రుద్రపారాయణలు, హోమాలు జరిపించబడుతాయి.

**రథోత్సవం:**స్వామిఅమ్మవార్ల రథోత్సవం జరిపించబడింది. రథోత్సవంలో సంప్రదాయాన్ని అనుసరించి ముందుగా రథాంగపూజ, రథాంగహోమం, రథాంగబలి కార్యక్రమాలు నిర్వహించనున్నది. రథాంగబలిలో వసంతంతో నింపిన గుమ్మడికాయలు, కొబ్బరికాయలు, కుంభం (అన్నంరాశి) సాత్వికబలిగా సమర్పించడం జరుగుతుంది. తరువాత శ్రీ స్వామిఅమ్మవార్లను రథంపైకి వేంచేబు చేయించి రథోత్సవం జరిపించబడుతుంది. ఈ రథోత్సవ దర్శనం వలన సర్వపాపాలు తొలిగిపోతాయని, కోరిన కోరికలు నెరవేరుతాయని చెప్పబడుతోంది. రథోత్సవాన్ని పురస్కరించుకొని బంతి, చామంతి, గులాబీలు, కాగడాలు, కనకాంబరాలు, చాందిని, గ్లాడియోలస్, కార్నియా, ఆస్టర్స్, మొదలైన 11 రకాల పుష్పాలతో రథాన్ని అలంకరించడం జరుగుతుంది. తెప్పోత్సవం:మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు తెప్పోత్సవం నిర్వహించబడనున్నది. ఆలయ పుష్కరిణి వద్ద ఈ తెప్పోత్సవ కార్యక్రమం జరిపించబడనున్నది. ఈ తెప్పోత్సవ కార్యక్రమంలో ముందుగా ఆలయ ప్రాంగణంలో శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు షోడశోపచారపూజలు నిర్వహించబడుతాయి. తరువాత ఉత్సవమూర్తులను ఆలయరాజగోపురం నుండి పుష్పాలంకృత పల్లకీలో ఊరేగింపుగా తొడ్కొని వచ్చి పుష్కరిణిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక తెప్పపై వేంచేబు చేయించి విశేష పూజాదికాలను నిర్వహించబడుతాయి. తరువాత మంగళవాయిద్యాల నడుమ వేదమంత్రాలతో ఎంతో శాస్త్రోక్తంగా ఈ తెప్పోత్సవం నిర్వహించబడుతుంది. కాగా వివిధ రకాల పుష్పాలతో చేసిన ప్రత్యేక అలంకరణతో, విద్యుత్ దీపాలంకరణతో ఈ తెప్ప ఎంతో కళాత్మకంగా రూపొందించబడింది. తెప్ప అలంకరణకు గాను ఎరుపుబంతి, పసుపు బంతి, తెల్లచేమంతి, గులాబీలు, కనకాంబరం, ఆస్టర్, జబ్రా, గ్లాడియోలస్, ఆర్కిడ్స్, మొదలైన పుష్పాలను వినియోగించడం జరుగుతుంది..తెప్పోత్సవాన్ని దర్శించుకోవడం వలన శ్రేయస్సు కలుగుతుంది. శత్రుబాధలు తొలగిపోతాయి. కోర్కెలు నెరవేరుతాయి. ముఖ్యంగా సకాలంలో తగినంత వర్షాలు కురిసి పంటలు బాగా పండుతాయి.

## నేనూ సిద్ధం అంటున్న సీఎం జగన్

ప్రారంభించనున్నట్లు తెలిసింది. ఉత్తరాంధ్ర నుంచి తన ప్రచారాన్ని ప్రారంభించనున్న వైఎస్ జగన్ 26 జిల్లాల్లో సభలు, రోడ్ షోలు నిర్వహించనున్నారు. ప్రతిరోజూ కనీసం 3 నియోజకవర్గాలను కవర్ చేసేలా 2, 3 సభలు నిర్వహించాలని జగన్ సూచించినట్లు తెలిసింది. ఎన్నికల్లో ప్రత్యర్థి పార్టీల కూటమిపై స్పష్టత రావటంతో కూటమి టార్గెట్‌గా జగన్ ప్రచారం చేయనున్నారు. ఎన్నికల ప్రచారం ఆఖర్లో రోజుకు నాలుగైదు నియోజకవర్గాలను చుట్టేసేలా జగన్ ప్రచారం షెడ్యూల్ ఉండనున్నట్లు సమాచారం.



# సస్పెన్స్ ,థ్రిల్లర్ మూవీలో ఎస్తర్

ఎస్తర్ 'మాయ' సినిమాలో కథానాయకురాలిగా నటించింది. ఈ సినిమా వచ్చే వారం మార్చి 15న విడుదలవుతోంది. రమేష్ నాని ఈ సినిమాకి దర్శకుడు, కాగా రాజేష్ నిర్మాత. ఒక సినిమా షూటింగ్ చేస్తున్నప్పుడు లంచ్ టైములో ఈ కథ వచ్చి దర్శకుడు రమేష్ నాని చెప్పారని, వెంటనే నచ్చి ఒకే చేసానని ఎస్తర్ చెప్పారు. ఇలాంటి సినిమాలు చాలా అరుదుగా వస్తూ వుంటాయని, అందరూ చూడాల్సిన సినిమా అని ఎస్తర్ చెప్పారు. ఇది ఒక సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ అని చెపుతోంది ఎస్తర్. అయితే ఆ రెండు ఎలెమెంట్స్ కాకుండా, ఈ సినిమాలో భావోద్వేగాలకు పెద్దపీట వేశారని చెపుతోంది. ఈ సినిమాకి పనిచేసిన దర్శకుడు, నిర్మాత, ఎడిటర్ దగ్గర నుండి చాలామంది కొత్తవారు పనిచేశారని చెప్పింది. ఇలా ఒక కొత్త టీముతో పనిచెయ్యడం తనకి చాలా హ్యాపీగా వుంది అని చెపుతోంది. తాను ఇంతకు ముందు 'డెవిల్' అనే సినిమాలో ఒక చిన్న క్యారెక్టర్ పాత్ర వేశానని, అలాగే ఇంకా కొన్ని సినిమాల్లో కూడా చిన్న పాత్రలు చేశానని, కానీ ఈ సినిమాల్లో ప్రధాన పాత్రలో కనపడతాను అని చెపుతోంది. క్యారెక్టర్ పాత్రలో ఎస్తర్ చేసింది, అందుకని ఆమెకి ఇంకా కథానాయిక పాత్రలు రావు అని చాలామంది అనుకునేవాళ్లు. వాళ్ళ ఈ సినిమాలో హర్రర్, థ్రిల్లర్, భావోద్వేగాలుంటాయి. అలాగే ఈ సినిమా ఒక ఫిమేల్ సెంట్రిక్ మూవీ. ఈ సినిమా థీమ్ కొత్తది, ఇది నాకు మంచి పేరు తీసుకు వస్తుంది అని అనుకుంటున్నాను అని చెప్పింది ఎస్తర్. ఎందుకంటే నేను ఈ సినిమాలో చేసిన పాత్ర ఇంతవరకు చెయ్యలేదు, చాలా కొత్తగా కనపడతాను ఇందులో. ఒక పక్క 'మాయ' ప్రచారాలు చేస్తూనే, ఇంకో పక్క కొత్త సినిమాల షూటింగ్ డే అండ్ నైట్ షూట్ చేస్తున్నాను. రెండు మూడు సినిమాలు ఒకేసారి చేస్తున్నాను, షూటింగ్ కూడా ఒక సినిమా పగలు చేస్తే, ఇంకో సినిమా రాత్రి చేస్తున్నాను. మధ్యలో ఎప్పుడైనా టైము దొరికితే 'మాయ' సినిమాకి ప్రచారాలు చేస్తున్నాను అని చెప్పింది ఎస్తర్.

## విడాకుల వార్తలకు నయన్ చెక్



విఘ్నేశ్ శివన్, నయనతార విడిపోతున్నట్లు కొంతకాలంగా కోలీవుడ్‌లో ప్రచారం జరుగుతోన్న విషయం తెలిసిందే. తాజాగా నయనతార భర్తను ఇన్‌స్టాలో అన్‌ఫాలో చేయడం.. మళ్లీ కొంతసేపటికి ఫాలో చేయడం. 'నేను సర్వం కోల్పోయాను' అని పోస్ట్ పెట్టడం. మళ్లీ దాన్ని డిలీట్ చేయడం.. ఇవన్నీ ఆ వార్తలకు మరింత బలాన్ని చేకూర్చాయి. అయితే వీరు ఆ రూమర్స్‌కు చెక్ పెట్టారు. కవల పిల్లలతో కలిసి వెకేషన్‌కు ఫారిన్ టూర్ వెళ్తున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాల్లో పోస్ట్ చేశారు. అలాగే, నయనతార ఫొటోలను షేర్ చేసిన విఘ్నేశ్ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. దీనికి ఆమె రిప్లై ఇస్తూ.. 'నన్ను ఇంత గొప్ప మహిళగా మార్చినందుకు ధన్యవాదాలు' అంటూ హార్ట్ ఎమోజీలు పెట్టారు. ఫారిన్‌లో ఎంజాయ్ చేస్తోన్న వీడియోలను ఫ్యాన్స్‌తో పంచుకున్నారు. ప్రస్తుతం అవి ఎక్స్‌లో వైరల్ అవుతున్నాయి. దీంతో విడాకుల రూమర్స్‌కు ఫుల్‌స్టాప్ పడినట్లైంది. ఇప్పటి వరకు తెలుగు, తమిళ భాషల్లో సత్తా చాటిన నయనతార గతేడాది 'జవాన్'తో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. షారుక్ హీరోగా అట్లీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో అద్భుతంగా నటించారు. భారీ విజయాన్ని సాధించిన ఈ చిత్రం రూ.1000కోట్లకు పైగా వసూళ్లు చేసింది. ప్రస్తుతం 'టెస్ట్' సినిమాలో నటిస్తున్నారు. ఆర్.మాధవన్, సిద్ధార్థ్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రాన్ని ఎస్. శశికాంత్ తెరకెక్కిస్తున్నారు. స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో రూపొందుతున్న చిత్రంలో కుముద అనే పాత్రలో కనిపించనున్నారు.

## హాస్యభరితంగా సాగిన ప్రేమలు




మలయాళంలో కేవలం మూడు కోట్ల బడ్జెట్ తో తీసిన 'ప్రేమలు' అనే సినిమా అక్కడ వంద కోట్లు కలెక్టు చేసి సంచలనం సృష్టించింది. ఈ సినిమాని ప్రముఖ దర్శకుడు రాజమౌళి కుమారుడు ఎస్ఎస్ కార్తికేయ తెలుగులో అదే పేరుతో విడుదల చేశారు. దీనికి దర్శకుడు గిరీష్ ఎడి. మలయాళం సినిమా నిర్మాతల్లో ప్రముఖ మలయాళ నటుడు ఫహాద్ ఫాజిల్ కూడా ఉండటం ఆసక్తికరం. యువతని బాగా ఆకర్షించే చిత్రంగా మలయాళంలో నిలిచింది. ఈ సినిమా షూటింగ్ చాలావరకు హైదరాబాదులో జరిగింది, అక్కడ సంచలనం సృష్టించిన సినిమా తెలుగులో విడుదలయి పాజిటివ్‌గా దూసుకెళ్తోంది. సచిన్ (నస్లీన్ కె గఫూర్) కేరళలో ఇంజనీరింగ్ పూర్తి చేస్తాడు, పై చదువులకోసం యూకే వెళ్లాలని అనుకుంటూ ఉంటాడు, అప్లై చేస్తాడు, కానీ వీసా రాదు. ఇంట్లో అమ్మ, నాన్నలు మాట్లాడుకోరు, పోట్లాడుకుంటూ వుంటారు, బేకరీ వ్యాపారం కూడా సచిన్ కి బోర్ కొడుతుంది. తన స్నేహితుడు అమూల్ (సంగీత్ ప్రతాప్) సలహాతో, అతనితో పాటు సచిన్ హైదరాబాదు వచ్చేస్తాడు. ఇక్కడ గేట్ పరీక్షలకి ప్రిపేర్ అవటానికి తర్ఫీదు తీసుకుంటూ ఉంటాడు. ఇక్క రీను (మమిత బైజు) అనే సాఫ్ట్ వేర్ లో పనిచేసే అమ్మాయితో పరిచయం అవుతుంది, ఆమెని ప్రేమిస్తూ ఉంటాడు, కానీ ఆమెతో మాత్రం చెప్పడు. రీను ఆఫీసులో సీనియర్ ఉద్యోగి అయిన ఆది (శ్యామ్ మోహన్) కి రీను అంటే ఇష్టం, ఆమెని ఎలా అయినా ఒప్పించి పెళ్లి చేసుకోవాలని అనుకుంటూ ఉంటాడు. డబ్బులు సరిపోక సచిన్ హైదరాబాదులో ఒక బేకరీలో వుద్యోగంలో చేరతాడు. ఇక ఇక్కడ నుండి సచిన్ తన ప్రేమ వ్యవహారం రీనుకు చెప్పాడా, ఆమె దానికి సమాధానం ఏమని చెప్పింది? రీను ఆఫీసులో తనకి చాలా దగ్గరగా ఉండటం చూసిన ఆది కూడా రీనుకి పెళ్లి గురించి ప్రస్తావిస్తే అతనికి ఏమి సమాధానం చెప్పింది? ఈ ప్రేమ వ్యవహారాల్లో అమూల్, కార్తీక పాత్రలు ఏంటి? ఇవన్నీ తెలుసుకోవాలంటే 'ప్రేమలు' సినిమా చూడాల్సిందే! యువత, వారిమధ్య నడిచే చిన్న చిన్న ప్రేమకథలు, చిలిపి తగాదాలు, వినోదాత్మక సన్నివేశాలు, సంభాషణలతో ఇప్పుడున్న పరిస్థితికి తగ్గట్టుగా రాస్తే అవి విజయవంతం అవుతాయి అనటంలో సందేహం లేదు. ఈ నేపథ్యంలో వచ్చిన సినిమా 'ప్రేమలు'. ఇది మలయాళంలో సంచలనం సృష్టించింది. దర్శకుడు గిరీష్ ఎడి కేవలం ప్రేక్షకులను బాగా ఎంటర్ టైన్ చెయ్యడం కోసమే ఈ వినోదాత్మకమైన కథని రాసుకొని సినిమాగా చిత్రీకరించినట్టు అర్థం అవుతుంది. పాండెమిక్ వచ్చిన దగ్గరనుండీ మలయాళం సినిమాలను తెలుగు ప్రేక్షకులు విపరీతంగా చూడటం మొదలెట్టారు, అందుకని మలయాళం సినిమా వస్తోంది అంటే తెలుగు ప్రేక్షకులకి కూడా ఆసక్తి పెరిగింది. 'ప్రేమలు' ఒక గొప్ప కథతో తీసిన సినిమా అని చెప్పలేము, కానీ తెలిసిన, చూసిన కథనే ఇప్పుడున్న యువకులు ఎలా ప్రవర్తిస్తారు, మాట్లాడుకుంటారు, వారిమధ్య వచ్చే సంభాషణలు ఇవన్నీ దర్శకుడు చాలా తెలివిగా చూపించాడు. అయితే ప్రతి సన్నివేశం వినోదాత్మకంగా ఉండేట్టు రాసుకున్నాడు. సాఫ్ట్ వేర్ కంపెనీలో ఉద్యోగులు ఎలా వుంటారు, సీనియర్స్ ఎలా ప్రవర్తిస్తారు, అవన్నీ బాగా చూపించాడు, దానికితోడు ఇందులో నటీనటులు ఆ పాత్రకి సరిపోయేట్టుగా నటించడం ఈ సినిమా విజయానికి కారణం అని చెప్పొచ్చు. సినిమా చూస్తున్నంత సేపూ నవ్వుతూనే వుంటారు. సినిమా అంతా యువత నేపథ్యంలో తీసి, వాళ్లనే టార్గెట్ చేసినా, అందరూ ఈ సినిమా చూసి ఎంజాయ్ చేయొచ్చు. క్లైమాక్స్ ఏమీ గొప్పగా ఉండదు, అందరూ ఊహించినట్టుగానే ఉంటుంది. హైదరాబాదులో ప్రదేశాలను మలయాళం చిత్ర నిర్వాహకులు ఇంత చక్కగా చూపిస్తుంటే, మన తెలుగు వాళ్ళు మనదగ్గరే ఇంత మంచి ప్రదేశాలను పెట్టుకొని చిత్రీకరణ కోసం ఎక్కడెక్కడికో వెళ్లి చెయ్యడం విచారకరం.సంగీతం బాగుంది. చివరగా, 'ప్రేమలు' సినిమా యువత నేపథ్యంలో వచ్చిన కథే అయినా, కుటుంబంతో సహా అందరూ చూడగలిగిన సినిమా. మొదటి నుండి చివరి వరకూ వినోదాత్మకంగా ప్రతి సన్నివేశంలోనూ నవ్వులు పండించే సినిమా ఇది. హాయిగా నవ్వుకోవచ్చు. తెలుగులో మాటలు రాసిన ఆదిత్యకి తెలుగు విజయంలో చాలావరకు క్రెడిట్ వెళుతుంది.

## విడుదలకు సిద్ధంగా సీతారాం సిత్రాలు



లక్ష్మణ్, భ్రమరాంబిక, కిశోరి దాత్రక్ లీడ్ రోల్స్‌లో తెరకెక్కుతున్న చిత్రం 'సీతారాం సిత్రాలు'. డి.నాగ శశిధర్ రెడ్డి దర్శకుడు. రైజింగ్ హ్యాండ్స్ సంస్థ నిర్మిస్తోంది. తాజాగా ఈ మూవీ కాన్సెప్ట్ ట్రైలర్‌ను విడుదల చేశారు. పెళ్లి వీసీఆర్ క్యాసెట్స్ ఎడిటింగ్ నేపథ్యంలో సాగే సస్పెన్స్ థ్రిల్లర్ ఇదని ట్రైలర్‌ను బట్టి అర్థమవుతోంది. ట్రైలర్ రిలీజ్ చేసిన మారుతి మాట్లాడుతూ 'కొత్త తరహా కాన్సెప్ట్ ఉన్న సినిమాలు ఎప్పుడూ ప్రేక్షకాదరణను పొందుతాయి. ఇందులో ఆ కొత్తదనం కనిపిస్తోంది. టైటిల్, ట్రైలర్ బాగున్నాయి. సక్సెస్ సాధించాలని కోరుకుంటున్నా' అన్నారు. ఇప్పటికే షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ పూర్తయిన ఈ మూవీ త్వరలో విడుదల కానుంది.

## పాజిటివ్ టాక్ సొంతం చేసుకున్న భీమా

### ప్రేక్షకుల ఆదరణ మరువలేనిదన్న గోపీచంద్



గోపీచంద్ కథానాయకుడిగా ఎ.హర్ష దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'భీమా'. తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. దీంతో చిత్రబృందం ప్రత్యేక మీడియా సమావేశాన్ని ఏర్పాటుచేసి ప్రేక్షకులకు కృతజ్ఞతలు చెప్పింది. 'మంచి సినిమాను ఆదరించినందుకు అందరికీ ధన్యవాదాలు. ఇలాంటి కథకు నన్ను ఎంచుకున్నందుకు దర్శకుడికి కృతజ్ఞతలు చెప్పాలి. ఈ సినిమాలో నరేశ్ పాత్రకు మంచి ఆదరణ వచ్చింది. ఆయన స్క్రీన్‌పై కనిపిస్తున్నంతసేపు చప్పట్లు వినిపిస్తూనే ఉన్నాయి. ఇందులోని డైలాగులు, ఫైట్లు, మ్యూజిక్ ఇలా ప్రతిదాని వెనకాల ఎంతోమంది కష్టం ఉంది. తెరపై చూస్తే అది అర్థమైంది. నాకు వ్యక్తిగతంగా కామెడీ అంటే ఇష్టం. ఇందులో ఫస్ట్‌హాఫ్‌లో సన్నివేశాలు అందరికీ బాగా నచ్చాయి. నరేశ్, నాకు మధ్య సన్నివేశాలు చిత్రీకరించేటప్పుడే తెగ నవ్వొచ్చేది.
కాసేపు పక్కకు వెళ్లి నవ్వుకొని వచ్చేవాడిని. నేను షూటింగ్ సమయంలో ఎంత ఎంజాయ్ చేశానో ఇప్పుడు ప్రేక్షకులు కూడా అలానే ఎంజాయ్ చేస్తున్నారు. అందరూ థియేటర్‌కు వెళ్లి సినిమా చూసి హాయిగా నవ్వుకోండి' అని గోపీచంద్ అన్నారు. 'నిన్న సినిమా విడుదలైన దగ్గర నుంచి ఫోన్లు వస్తూనే ఉన్నాయి. నా పాత్ర బాగుందని మొదట ఓవర్సీస్ నుంచి ఒకరు ఫోన్ చేశారు. ఆ తర్వాత ఇక్కడి ప్రేక్షకుల నుంచి మెసేజ్‌లు వస్తున్నాయి. సంక్రాంతి, దసరా సినిమాల లాగా 'భీమ్' శివరాత్రి సినిమా' అని నటుడు నరేశ్ అన్నారు.

## సాయిధరమ్ తేజ్ కొత్త అవతారం



మెగా మేనల్లుడు సాయిధరమ్ తేజ్ మరోసారి పేరు మార్చుకున్నాడు. తన తల్లి పేరును కలిపి సాయిదుర్గ తేజ్‌గా కొత్త పేరును ప్రకటించారు. అలాగే తన తల్లి విజయ దుర్గ పేరుతో నూతనంగా ప్రారంభించిన ప్రొడక్షన్ హౌస్‌కు లోగోను కూడా విడుదల చేశారు. ఈ మేరకు మేనమామలు చిరంజీవి, నాగబాబు, పవన్ కల్యాణ్ ఆశీస్సులు తీసుకున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు తేజ్.'నా మాతృమూర్తి విజయదుర్గగారికి చిన్న బహుమతిగా ఆమె పేరుతో కొత్త ప్రొడక్షన్ హౌస్ ప్రారంభించాను. మా మావయ్యలు చిరంజీవిగారు, నాగబాబు, అలాగే నా గురువు పవన్ కళ్యాణ్ గారి ఆశీస్సులతో పాటు నా కెరీర్ బిగినింగ్‌లో ఎంతో సహకరించిన నా నిర్మాత దిల్‌రాజుగారి సపోర్ట్‌తో నా జీవితంలో ఇదో కొత్త ఇన్నింగ్స్ ప్రారంభం. నా మిత్రులు నవీన్ విజయ్‌కృష్ణ, హర్షిత్ శ్రీలతో కలిసి చేసిన 'సత్య' షార్ట్ ఫిల్మ్‌తో అసోసియేట్ కావడం ఆనందంగా ఉందని ఇన్స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. ఇక పేరు మార్పుపై మాట్లాడుతూ... తన తల్లి ఎప్పుడూ తనతో ఉన్నట్లుందనే ఉద్దేశంతో అలా చేసినట్లు పేర్కొన్నారు. నిర్మాణ సంస్థను నెలకొల్పాలనే కోరిక ఇన్నాళ్లకు నెరవేరిందని, దానికి విజయ దుర్గ ప్రొడక్షన్స్ పేరు పెట్టానన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన 'సత్య' ప్రెస్ మీట్ వేదికగా ఆ సంగతి చెప్పారు.తన కొత్త సినిమా 'గాంజా శంకర్' ఆగిపోయిందనే విషయంపై విలేకరి స్పందన కోరగా.. ఓ వెబ్‌సైట్‌లో ఆ సినిమా నిలిచిపోయిందనే ఆర్టికల్ చదివానని, ఆ తర్వాత అప్‌డేట్ గురించి తనకు తెలియదని సాయి తేజ్ వ్యంగ్యంగా సమాధానమిచ్చారు. ఆ సైట్ రాసిన వార్త వల్లే ఆ విషయం తనకు తెలిసిందన్నారు. రామ్ చరణ్‌తో కలిసి నటించే అవకాశం ఉందా? అనే ప్రశ్నకు ఇలా బదులిచ్చారు. 'నాగబాబు, పవన్ కల్యాణ్ మావయ్యలతో కలిసి నటించా. తర్వాత చిరంజీవి మామయ్యతో కలిసి తెరను పంచుకోవాలనేది లక్ష్యం. ఆ డ్రీమ్ పూర్తయ్యాక మా ఫ్యామిలీలోని ఇతర హీరోలతో కలిసి నటిస్తా' అని అన్నారు. సాయి ధరమ్, కలర్స్ స్వాతి ప్రధాన పాత్రల్లో నటించిన లఘు చిత్రమే 'సత్య'. నవీన్ విజయ్ కృష్ణ దర్శకత్వంలో రూపొందిన ఈ మ్యూజికల్ షార్ట్ ఫిల్మ్ పలు అంతర్జాతీయ అవార్డులు అందుకుంది. ఇటీవల నిర్వహించిన టౌలౌజ్ షార్ట్స్ ఫెస్ట్ (ఫ్రాన్స్)లో ప్రదర్శితమై, ఎనిమిది అవార్డులు, ఒనిరోస్ ఫిల్మ్ అవార్డ్స్‌లో రెండు పురస్కారాలు కైవసం చేసుకుంది. ఇంతవరకు నటుడిగా తెరపై వైవిధ్యభరితమైన పాత్రలతో అలరించిన ఆయన.. ఇప్పుడు చిత్ర నిర్మాతగానూ మారుతున్నట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని సామాజిక మాధ్యమాల వేదికగా అభిమానుల తో పంచుకున్నారు. మామయ్యల ఆశీస్సులతో ఇది సాధ్యమైందంటూ పోస్ట్ పెట్టారు. కొత్త ప్రొడక్షన్ హౌస్‌కు 'విజయదుర్గ ప్రొడక్షన్స్' అనే పేరు పెట్టినట్లు తెలిపారు.

# శివాలయాలలో నిలువు దోపిడి

- కళ్యాణోత్సవం అభిషేకం డబ్బులు ఎవరి జేబుల్లోకి
- పండుగ సందర్భంగా టికెట్లను అందుబాటులో ఉంచని ఈవో రమాదేవి
- గూగుల్ పే, ఫోన్ పే తో డబ్బులు ఎవరికి కొట్టించుకున్నారో
- పండుగలకు ప్రణాళికలు లేని ఈవో పాలన అవస్థలలో భక్తులు
- పండుగ సందర్భంగా భక్తుల కష్టాలు అన్నీ ఇన్నీ కావు





**నాచారం (ప్రశ్న న్యూస్)** శివరాత్రి పండుగ సందర్భంగా కొన్ని ఎండోమెంట్ పరిధిలో ఉన్న దేవాలయాలలో ఈవో ల కనుసైగల్లో దోపిడి రాజ్యం జరిగిందని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉప్పల్ నియోజకవర్గం లోని నాచారం డివిజన్ లో ఉన్న శ్రీ మహాకాళీ సహిత మహాకాళేశ్వర స్వామి దేవస్థానం ఆలయ ఈవో రమాదేవి నిర్లక్ష్యంతో ఎండోమెంట్ కు రావలసిన ఆదాయం ఎవరి జేబుల్లోకి వెళ్లిందో అర్థం కాని పరిస్థితి శివరాత్రి పండుగ సందర్భంగా శివ కల్యాణోత్సవం, అభిషేకం, అర్చనకు సంబంధించిన టికెట్లను అందుబాటులో ఉంచకపోవడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే కాకుండా భక్తుల నుండి డబ్బులు వసూలు చేశారని కానీ ఎవరి గూగుల్ పే ఫోన్ పే కు వేసుకున్నారో ఈఓ రమాదేవి కే తెలియాలని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ దేవాలయంలో కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదని భక్తుల కష్టాలు ఎక్కువైపోయానని భక్తులకు పండుగ సందర్భంగా ఏర్పాటు చేయవలసిన సిబ్బందిని కూడా పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం వహించారని సరైన సిబ్బంది లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమస్యలపై ఆలయ దాతలు ఈవోని ప్రశ్నించగా సమాధానం సమాధానం చెప్పకపోగా భక్తులకు సమాధానం చెప్పే అవసరం లేదని దాతలు దేవాలయాలకు ఇవ్వాలని ఎవరు అడగడం లేదని ఈవో అనడంపై దాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు దాతల పుణ్యాల వల్లనే ఈరోజు చాలా దేవాలయాలు అభివృద్ధికి నోచుకున్నాయని అందులో భాగంగా నాచారంలోని ప్రస్తుత ఇంచార్జ్ రమాదేవి విధులు నిర్వహిస్తున్న దేవాలయానికి భక్తుల వలనే ఇంత అభివృద్ధి చెందిందని కానీ ఈవో దాతలపై ఆగ్రహం వ్యక్తం చేయడం విడ్డూరంగా ఉందన్నారు శివరాత్రి పండుగ సందర్భంగా ఆలయానికి ఎండోమెంట్ ఎంత నిధులు కేటాయించింది భక్తులు హుండీల ద్వారా అభిషేకాలు కళ్యాణోత్సవం ద్వారా వచ్చిన దాదాపు రెండు లక్షల పైచిలుకే ఉంటుందని భక్తులు పేర్కొన్నారు. పండుగ సందర్భంగా ఎండోమెంట్ ఇచ్చిన నిధులను ఈవో భక్తులకు తెలియజేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. కొన్ని దేవాలయాల్లో మాత్రం ఈవోలు దేవుళ్ళ డబ్బులను కూడా స్వాహా చేస్తున్న సందర్భాలు లేకపోలేదు. భక్తులకు తాగునీరు సౌకర్యం లేక అపరిశుభ్ర వాతావరణం పరిస్థితులు నెలకొన్నాయని చివరికి సిబ్బంది కూడా ఇబ్బంది పడ్డారని ముందుగానే అవగాహన లేని ఈవో రమాదేవి వల్ల ఇటు భక్తులు అటు ఆలయ సిబ్బంది చాలా ఇబ్బందులు పడ్డారని ఇలాంటి ఈవోల నిర్లక్ష్యం వల్ల భక్తులకు సంకటాలు తప్పలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఫుట్ పాత్‌లా.. ఫుడ్ పాత్‌లా

- జయభారతి హాస్పిటల్ ఫుట్ పాత్, డ్రైనేజీల ఆక్రమణ
- పెట్రోల్ బంకులు సైతం డ్రైనేజీలపై నిర్మాణాలు
- ఎక్కడ కనపడని ఫుట్ పాత్ లు
- కంటి నిండా ఫుడ్ పార్క్ లే
- ఫుట్ పాత్ లపై భారీ భవంతులు
- రోడ్లపై నడిచే ప్రజలకు ప్రమాదాలు
- అక్రమ నిర్మాణాలతో కోట్ల వ్యాపారం
- పత్తాలేని ప్రభుత్వ యంత్రాంగం



**(పూనెం ప్రదీప్ కుమార్- ప్రశ్న న్యూస్ బ్యూరో)**



దక్షిణ భారతదేశంలో అత్యంత పవిత్ర పుణ్యక్షేత్రంగా పిలవబడుతున్న భద్రాచలం పట్టణం పరిస్థితి నానాటికి దిగజారిపోతోంది. వేలాది మంది యాత్రికులు ప్రతి నిత్యం రాకపోకలు సాగిస్తుం టారు. యాత్రికులు, పట్టణ ప్రజలు నడిచేందుకు ఏర్పాటుచేసిన ఫుట్ పాత్ లను కొంతమంది బడా బాబులు పూర్తిగా ఆక్రమిం చుకున్నారు. భద్రాచలం పట్టణంలోని మెయిన్ రోడ్ నందుగల డ్రైనేజీలను, ఫుట్ పాత్ లను ఆక్రమించి అక్రమార్కులు బహుళ అంతస్థుల నిర్మాణాలు చేసి, హాస్పిటల్స్, హెరీటల్స్ , ఇతర వ్యాపార సముదాయాలను వీటిపైన నిర్మించి, వ్యాపారాలు నిర్వహించుకుంటున్నారు. ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం రోడ్డుకు ఇరువైపులా ఫుట్ పాత్ లు నిర్మిస్తే, అవి ప్రజలకు ఉపయోగపడకుండా అక్రమార్కులకు వ్యాపార కేంద్రాలుగా కొనసాగుతున్నాయి. దినదినం అభివృద్ధి చెందుతున్న భద్రాచలం పట్టణంలో రోడ్డుపై వాహనాల సంఖ్య పెరగడంతో, పాదచారులు రోడ్ల మీద నడవడం వలన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఫుట్ పాత్ లు అక్రమార్కుల అంతస్తులు క్రింద నలిగిపోతున్నాయి. భద్రాచలంలో రోడ్లకు ఇరువైపుల ఎటు




చూసిన హెరీటల్స్, హాస్పిటల్స్, లాడ్జి లే దర్శనమిస్తాయి. ఎక్కడ కూడా ఫుట్ పాత్ లు అనేవి కనపడకుండా కనుమరుగైపోయాయి. ఫుట్ పాత్ లు, డ్రైనేజీ లపై అక్రమ నిర్మాణాలు చేపట్టడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. డ్రైనేజీ లపైబహుళ అంతస్థుల నిర్మాణాలు కట్టడం వలన డ్రైనేజీలలో పూడిక తీసేందుకు వీలులేక డ్రైనేజీ లు చెత్తా చెదారంతో నిండిపోయి, మురుగు నీరు నిలిచి అనేక వ్యాధులు వచ్చేందుకు కారణమవుతున్నాయి. వర్షాకాలం వచ్చిందంటే డ్రైనేజీలు నిండిపోయి మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తూ రోడ్లన్నీ జలమయం అవుతున్నాయి. ప్రభుత్వం డ్రైనేజీల తరువాత ఫుట్ పాత్ ల నిర్మాణం చేపట్టింది. ఈ ఫుట్ పాత్ ల మీద కూడా అక్రమ నిర్మాణాలు చేయడంతో ప్రజలు ఫుట్ పాత్ ల మీద నడిచేందుకు వీలుగా లేక రోడ్లమీద నడవడం జరుగుతుంది. రోడ్డుపైన వాహనాలు నిలిపి ప్రజలు తమ పనులను చూసుకుంటున్నారు. అత్యంత రద్దీగా ఉండే భద్రాచలం మెయిన్ రోడ్డు నందు జయ భారతి హాస్పిటల్ వద్ద సెల్లార్ లో తమ వాహనాలను పార్కింగ్ కు ఉపయోగించుకోకపోవడం వలన నడిరోడ్డుపైనే వాహనాలను పార్కింగ్ చేస్తూ అసౌకర్యాన్ని కలిగిస్తున్నా ట్రాఫిక్ పోలీసులు, పంచాయితీ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు అర్థం కావడం లేదు. దీని వలన మరికొంత రద్దీ ఏర్పడుతుంది. ఇలా రోడ్లను, ఫుట్ డ్రైనేజీ లను ఆక్రమిస్తున్నా, ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్న ఏ అధికారి కూడా స్పందించకుండా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఫుట్ పాత్ లపై రకరకాల వ్యాపారాలు చేసుకుంటూ చిరువ్యాపారులు జీవనం సాగిస్తున్నారు. పండ్ల వ్యాపారం వ్యాపారం చేసి జీవించే వారికి భద్రాచలం కొత్త మార్కెట్లో ఫ్రూట్ మార్కెట్ ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఫుట్ పాత్ లపై చిన్న చిన్న కూరగాయల వ్యాపారస్తులను బెదిరించి ఖాళీ చేపించే అధికారులకు, డ్రైనేజ్, ఫుట్ పాత్ లను ఆక్రమించి, అక్రమంగా నిర్మించి కోట్ల రూపాయల వ్యాపారం చేసుకునేవారు కనిపించకపోవడం గమనార్హం. ఈ విధంగా ఎటుచూసినా భద్రాచలంలో 95 శాతం ఫుట్ పాత్ లు ఆక్రమణలకు గురయ్యాయ నేది వాస్తవం. రోజురోజుకి రద్దీ దృష్ట్యా రోడ్లు విశాలంగా ఉండవలసి ఉంది.

కానీ ఈ అక్రమార్కుల చేష్టల వలన ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం, అధికారులు ఉన్నది ప్రజల సంక్షేమం, బాగోగులు చూసుకునేందుకే కానీ ప్రజలను పాత్ లను, మరోవైపు చేసుకుంటూ ఇబ్బందులకు గురి చేస్తూ అక్రమంగా ప్రజల, ప్రభుత్వఆస్తుల పై బహుళ అంతస్తులునిర్మించి, కోట్లాది రూపాయల వ్యాపారం చేయించుకుంటున్న అక్రమార్కులను చూసి చూడనట్లు ఉండేందుకు కాదనే విషయాన్ని అధికారులు గమనించవలసిన అవసరం ఉంది. అనేకమార్లు ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు సంబంధిత అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లిన ఈరోజు వరకు వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. తక్షణమే అధికారులు స్పందించి ప్రజల, ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటేనే తప్ప ఇలాంటి అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి అవకాశం ఉంటుంది.

# వ్యవసాయ భూములకే రైతుబంధు అమలు

- కొండలు,గుట్టలకు ఇచ్చేది లేదన్న భట్టి
- 12న మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల పథకం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** ఇకనుంచి వ్యవసాయం చేసుకునే వారికి మాత్రమే రైతుబంధును అందిస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క స్పష్టం చేశారు. పడావు బూములకు, కొండలు, గుట్టలు, రోడ్లకు రైతు బంధు ఇవ్వకూడదని నిర్ణయించుకున్నామని స్పష్టం చేశారు. గతంలో రైతుబంధును భారాస ప్రభుత్వం ఐదు నెలలపాటు ఇచ్చిందని, తాము వారి కంటే తక్కువ సమయంలోనే అందజేస్తున్నామని భట్టివిక్రమార్క తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... కొండలు, గుట్టలు, రోడ్లకు రైతు బంధు ఇవ్వకూడదని నిర్ణయించామని స్పష్టం చేశారు. ప్రస్తుతం పాత డేటా ప్రకారమే ఇస్తున్నట్టు చెప్పారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి మహిళను మహాలక్ష్మిగానే భావించి గౌరవిస్తున్నాం. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. స్వయం సహాయక బృందాలను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. 12న మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల పథకాన్ని ప్రారంభించనున్నాం. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలు పెట్టుకోవడానికి వారికి అవకాశం కల్పిస్తాం. గత ప్రభుత్వం ఉద్యోగులకు ఎప్పుడూ మొదటి వారంలో జీతాలు ఇవ్వలేదు. రాష్ట్రంలోని ఉద్యోగులందరికీ మార్చి 1న జీతాలు ఇచ్చాం' అని తెలిపారు. గత బీఆర్ఎస్ హయాంలో యాసంగి రైతుబంధు 4 నెలలలోపు కంటే తక్కువ సమయంలో ఎప్పుడూ ఇవ్వలేదన్నారు. గతంలో రైతుబంధును బీఆర్ఎస్ ప్రభుత్వం ఐదు నెలలపాటు ఇచ్చిందని చెప్పారు. ప్రస్తుతం రైతుబంధును పాత డేటా ప్రకారమే ఇస్తున్నామని వెల్లడించారు. ఇంకా ఎవరైనా రైతులకు రైతుబంధు అందకుంటే ఈ నెలఖారులోపు పూర్తి చేస్తామన్నారు. రాష్ట్రంలో ప్రతి మహిళను మహాలక్ష్మిగా భావించి గౌరవిస్తున్నామని డిప్యూటీ సీఎం చెప్పుకొచ్చారు. ఈనెల 12న మహిళలకు వడ్డీలేని రుణాల పథకాన్ని ప్రారంభిస్తామని వెల్లడించారు.సూక్ష్మ, చిన్న పరిశ్రమలు పెట్టుకోవడానికి మహిళా సంఘాలకు అవకాశం కల్పిస్తామని చెప్పారు. స్వయం సహాయక బృందాలను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. గత ప్రభుత్వం ఉద్యోగులకు ఎప్పుడు ఒకటో తేదీన జీతాలు ఇవ్వలేదన్న మంత్రి.. తాము మార్చి 1 వ తేదీన ఉద్యోగులకు జీతాలు ఇచ్చామని చెప్పుకొచ్చారు. ఈ నెల 11 న ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని ప్రారంభిస్తామని, ప్రతి నియోజకవర్గంలో 3 వేల 500 ఇళ్లను శాంక్షన్ చేస్తామని స్పష్టం చేశారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో ఓడితే అమెరికాకే

- బిఆర్ఎస్‌పై బండి సంజయ్ సెటైర్లు



**కరీంనగర్ (ప్రశ్న న్యూస్):** పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్క ఎంపీ సీటు కూడా గెలవకపోతే కేసీఆర్ కుటుంబం అమెరికాకు పారిపోతుందని కరీంనగర్ బీజేపీ ఎంపీ, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ఎద్దేవా చేశారు. జీతాలివ్వడానికే రాష్ట్ర ప్రభుత్వం వద్ద పైసల్లేవ్.. ఆలాంటిది 6 గ్యారంటీలను ఎట్లా అమలు చేస్తారని బండి సంజయ్ ప్రశ్నించారు. ఎన్నికల్లో అందరికీ పథకాలంటూ చెప్పిన కాంగ్రెస్ ఇప్పుడు కొందరికే పరిమితం చేస్తుందని మండిపడ్డారు. సాగునీటిని విడుదల చేయకపోవడంవల్ల రాష్ట్రంలో పంటలు ఎండిపోతున్నాయని.. తక్షణమే సాగునీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మోదీకి ఓటేయకపోతే రైతులపై రూ. 15 వేల భారం పడుతుందని చెప్పారు. కాంగ్రెస్ కి ఓటేస్తే గెలిచిన ఎంపీలు పాకిస్థాన్ ,బంగ్లాదేశ్ నుంచి నిధులు తీసుకొస్తారా అని సంజయ్ ప్రశ్నించారు. కాంగ్రెస్ లో ప్రధాని అభ్యర్థి ఎవరో ప్రకటించే దమ్ము ఆ పార్టీకి ఉందా అని ప్రశ్నించారు. ప్రధాని అభ్యర్థి లేని ఆ పార్టీకి ఓటు ఎందుకు వేయాలని ప్రశ్నించారు. గంగాధరలో జరుగతున్న ప్రజాహిత యాత్రలో బండి సంజయ్ మాట్లాడారు.

## రాహుల్‌ని ప్రధాని చేయడమే సోనియాగాంధీ లక్ష్యం



**పాట్నా (ప్రశ్న న్యూస్):** కాంగ్రెస్, ఆర్జేడీ నేతలు తమ కుటుంబాల ప్రయోజనాల కోసమే పనిచేశారని, పేదల కోసం ఏం చేసింది లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా శనివారం ఆరోపించారు. పాట్నాలోని పాలిగంజ్ ప్రాంతంలో జరిగిన ఓబీసీ మోర్చా ర్యాలీలో ఆయన ప్రసంగించారు. పేదలకు మేలు చేసింద కేవలం ప్రధాని నరేంద్రమోడీ, బీజేపీ మాత్రమే అని అన్నారు. కాంగ్రెస్ నేతలు ఎల్లప్పుడూ వారి కుటుంబాలను జాగ్రత్తగా చూసుకున్నారని, వెనకబడిన ప్రజల పేరుతో లాలూ ప్రసాద్ యాదవ్ కూడా తన కుటుంబం కోసమే జీవితమంతా జీవించారని ఆరోపించారు. సోనియా గాంధీ ఏకైక లక్ష్యం తన కుమారుడు రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే అని అన్నారు. పేదల నుంచి భూములు లాక్కున్న వారిపై ప్రభుత్వం త్వరలో కమిటీ వేసి కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. వెనకబడిన వర్గాల, పేదల భూములను లాలూ ప్రసాద్ లాక్కున్నాడని, బీహార్‌లో మళ్లీ డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడిందని ల్యాండ్ మాఫియాపై మా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని అన్నారు. కాంగ్రెస్, ఆర్జేడీ ఎక్కువ కాలం అధికారంలో ఉన్నప్పటికీ సీనియర్ నేత కర్పూరీ ఠాకూర్‌కి తగిన గౌరవం ఇవ్వలేదని షా విమర్శించారు. ఆయనకు భారతరత్న ఇచ్చి గౌరవించింది ప్రధాని మోడీ అని చెప్పారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588